


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 101, పేజీలు - 08

శనివారం, జులై 10, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## రేవంత్ ప్రభుత్వంపై సోషల్ మీడియా ఎటాక్

### - బీఆర్ఎస్ సైన్యానికి కాంగ్రెస్ కౌంటర్ ఇవ్వలేకపోతోందా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజకీయాల్లో ఇప్పుడు ప్రతిపక్షమంటే రోడ్డెక్కి పోరాటం చేయాల్సిన పని లేదు. ఆ పని చేయాల్సినప్పుడు చేయవచ్చు కానీ రోజూ సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వంపై విరుచుకుపడవచ్చు. ఈ విషయలో భారత రాష్ట్ర సమితికి ఉన్న నిర్మాణాత్మక సోషల్ మీడియా సైన్యం ప్రభుత్వంపై ఓ రకమైన యుద్ధం చేస్తోంది. సోషల్ మీడియా సైన్యానికి రూల్స్ ఏమీ ఉండవు. ప్రభుత్వంపై ప్రజల్లో అపోహలు పెంచడానికి ఎలాంటి వార్త ఉపయోగపడుతుందో అలాంటి దాన్ని తెరపైకి తెచ్చి ప్రచారం చేయడమే. ప్రభుత్వం సీరియస్ అయి కేసులు పెడితే అదో అడ్వాంటేజ్ కానీ మైనస్‌గా భావించడం లేదు. ఫలితంగా ప్రభుత్వంపై ఎటాక్ అంతకంతకూ పెరిగిపోతోంది. దీనికి కౌంటర్ ఇవ్వడంలో కాంగ్రెస్ సోషల్ మీడియా బలం సరిపోవడం లేదు. ఆ విషయం స్పష్టంగానే కనిపిస్తోంది.

#### రేవంత్ అమెరికా పర్యటనపై ఉద్ధృతంగా వ్యతిరేక ప్రచారం

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారు. అధికార, మంత్రుల బృందంతో ఆయన వెళ్లారు. పెట్టుబడుల ఆకర్షణలో గత పదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వంలో అత్యంత క్రియాశీలకంగా పని చేసిన అధికారి జయేష్ రంజన్. కేటీఆర్ ఎప్పుడు విదేశీ పర్యటనకు వెళ్లినా ఆయనే పక్కన ఉంటారు. మొత్తం పెట్టుబడుల వ్యవహారాలు, ఎంవోయూలు చర్చలు ఆయన పర్యవేక్షణలో జరుగుతాయని అధికారులు అందరికీ తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఆయనకు ప్రాధాన్యం తగ్గలేదు. బీఆర్ఎస్ హయాంలో ఎంత ప్రాధాన్యం ఉందో.. కాంగ్రెస్ హయాంలోనూ అంత కంటే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. తాజాగా రేవంత్ పర్యటనను కూడా ఆయనే సమన్వయ పరుస్తున్నారు. పెట్టుబడుల ప్రతిపాదనలు, ఎంవోయూలను ఆయన దగ్గరుండి చూసుకుంటున్నారు. అయితే స్వచ్ఛబయో అనే ఓ కంపెనీతో చేసుకున్న ఎంవోయూ వివాదాస్పదమయింది. ఆ కంపెనీ ఇటీవలే ప్రారంభించారని దానికి రేవంత్ సోదరుడు యజమానికి బీఆర్ఎస్ సోషల్ మీడియా బయట పెట్టి అసలు రేవంత్ సర్కార్ చేసుకుంటున్న ఒప్పందాలన్నీ ఫేక్ అని ప్రచారం ఉద్ధృతంగా చేసింది. దీంతో జయేష్ రంజన్ స్వయంగా వివరణ ఇస్తూ వీడియో విడుదల చేయాల్సి వచ్చింది.

6లో

## 17 నెలల తర్వాత ఊరట

### - మనీశ్ సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్

- మనీశ్ సిసోడియాపై మనీల్యాండరింగ్ ఆరోపణలు
- 2023 ఫిబ్రవరి 26న అరెస్ట్ చేసిన సీబీఐ అధికారులు
- 17 నెలల నుంచి తిహార్ జైల్లోనే గడుపుతోన్న ఆప్ నేత



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టయిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు, ఢిల్లీ మాజీ మంత్రి మనీష్ సిసోడియాకు భారీ ఊరట లభించింది. సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లో రూ.10 లక్షల పూచీకత్తుపై బెయిల్ ఇచ్చింది. ఫిబ్రవరి 26, 2023న అరెస్టయిన మనీష్ సిసోడియా గత 17 నెలల నుంచి జైల్లోనే ఉన్నారు. పలుసార్లు ఆయన వేసిన బెయిల్ పిటిషన్లను కోర్టులు తిరస్కరించాయి. చివరకు సుదీర్ఘ న్యాయ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు తాజాగా ఉపశమనం కలిగించింది. అయితే, మాజీ మంత్రి తన పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని కోర్టు ఆదేశించింది. విచారణలో

6లో

## వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో కలకలం

### - పసిగుడ్డును పీక్కుతిన్న కుక్కలు



**వరంగల్ (ప్రశ్న న్యూస్)** వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి వద్ద శిశువును కుక్కలు పీక్కుతిన్న దారుణ ఘటన చోటుచేసుకుంది. నవజాత శిశువును కుక్కలు పట్టుకొచ్చి ఆస్పత్రి క్యాజువాలిటీ ఎదుట తింటుండడంతో అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డులు, రోగుల బంధువులు చెదరగొట్టారు. శిశువును బెడ్ షీట్లు వేసి ఆస్పత్రి అధికారులకు సమాచారం

6లో

## రాష్ట్రానికి లక్ష్య నినాదం

- తెలంగాణ ఫ్యూచర్ స్టేట్
- తెలంగాణకు ట్యాగ్‌లైన్ పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- మన లక్ష్యం సూచించే ట్యాగ్‌లైన్ ఇదే
- అంతా అలానే పిలవాలని సూచన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త బ్రాండ్ తీసుకొచ్చారు. ఇకపై తెలంగాణను తెలంగాణ.. ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త నినాదాన్ని వీలైనంత త్వరగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇకపై రాష్ట్రానికి ఇదే ట్యాగ్‌లైన్‌గా నిలవనుందన్నారు.

#### తెలంగాణ...ఫ్యూచర్ స్టేట్

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ముందడుగు వేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసురావడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచవ్యాప్తంగా అందరూ త్వరగా గుర్తుంచుకునేలా ట్యాగ్‌లైన్ సూచించారు. ఇకపై తెలంగాణను తెలంగాణ దిఫ్యూచర్ స్టేట్‌గా పిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నాల్గో నగరంలో నిర్మిస్తున్నామని ఇందులో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్,

6లో

## ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై కీలక అప్‌డేట్

- ఏపీలోని మహిళలకు గుడ్ న్యూస్
- త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- ఆగస్ట్ 12న సీఎం చంద్రబాబు రివ్యూ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో మహిళలకు త్వరలోనే ప్రభుత్వం శుభవార్త వినిపించనుంది. ఈ విషయాన్ని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సమీక్షించనున్నారు. ఆగస్ట్ 12వ తేదీన ఆర్టీసీ, రవాణాశాఖపై

6లో

## హైదరాబాద్‌లో ఇంటింటా జీఐఎస్ సర్వే

### - ఏం వివరాలు సేకరిస్తున్నారంటే?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజలకు మెరుగైనా సేవలు అందించేందుకు జీఐఎస్ సర్వే నిర్వహిస్తున్నట్టు జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సేవల్లో

6లో

## ఈ హత్యల్లో చంద్రబాబు, లోకేష్‌ను ముద్దాయిలుగా చేర్చాలి

### - మేం హైకోర్టుకు వెళ్తామన్న జగన్



**కర్నూల్ (ప్రశ్న న్యూస్)** నంద్యాల జిల్లా మహానంది మండలం సీతారామాపురంలో పసుపులేటి సుబ్బారాయుడు కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారు. గత శనివారం రాత్రి గ్రామంలో సుబ్బారాయుడు ఇంటిపై దాడి చేసిన దుండగులు ఆయనను కత్తులతో పొడిచి, కర్రలు, రాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేశారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్పు ఇచ్చిన వైయస్

6లో

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జేపీసీ ఏర్పాటు

### - కమిటీలో డీకే అరుణ, అసదుద్దీన్ ఒవైసీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుని ఇటీవలే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఇది రాజ్యాంగ విరుద్ధమని మండి పడుతున్నాయి. కేంద్రం మాత్రం వక్ఫ్ బోర్డు పేరుతో మాఫియా తయారవుతోందని, దాన్ని కట్టడి చేసేందుకే ప్రయత్నిస్తున్నామని తేల్చి చెప్పింది. ఏ మతానికీ ఇది వ్యతిరేకం కాదని వివరిస్తోంది. ఈ క్రమంలోనే కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కీలక ప్రకటన చేశారు. ఈ బిల్లుని రివ్యూ చేసేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ ని ఏర్పాటు చేస్తున్నట్టు

6లో

## పంచాయతీలకు పవన్ గుడ్ న్యూస్

### - ఏకంగా 100 రెట్ల పెంపు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కొన్నేళ్లుగా నిధుల కొరతతో అల్లాడుతున్న పంచాయతీలకు గుడ్ న్యూస్ చెప్పారు. ఈసారి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వారికి ఇచ్చే నిధుల్ని ఏకంగా 100 శాతం పెంచుతూ కీలక ప్రకటన చేశారు. దీంతో ఈసారి పంచాయతీల్లో ఆ కళ కనిపించబోతోంది. భవిష్యత్తులోనూ ఇదే విధానం కొనసాగిస్తామని కూడా పవన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో గతంలో గ్రామ పంచాయతీల్లో స్వాతంత్ర దినోత్సవం జరుపుకునేందుకు నామమాత్రపు నిధులు ఇచ్చేవారు. మైనర్ పంచాయతీల్లో కేవలం 100 రూపాయలు, మేజర్ పంచాయతీల్లో 250 రూపాయలు మాత్రమే ఇస్తుండేవారు. ఈసారి వీటిని భారీగా పెంచుతూ పవన్ కళ్యాణ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈసారి మైనర్ పంచాయతీల్లో స్వాతంత్ర వేడుకల నిర్వహణకు 100 రూపాయల స్థానంలో 10 వేలు ఇవ్వాలని పవన్ నిర్ణయించారు. అలాగే మేజర్

6లో

## కవితకు వచ్చే వారం బెయిల్

### - కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ కేసులో తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితకు వచ్చే వారం బెయిల్ వస్తుందని ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెబుతున్నారు. ఇప్పటికే బెయిల్ ప్రాసెస్ నడుస్తోందన్నని తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ చెప్పారు. కవిత జైల్లో 11కిలోల బరువు తగ్గారని, కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నాయన్నారు. జైల్లో కవితకు బీపీ వచ్చింది రోజుకు రెండు ట్యాబ్లెట్స్ వేసుకోవాల్సి వస్తుంది, జైలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు 11వేల మంది ఖైదీలు ఉండాల్సిన ఆ జైల్లో ఏకంగా 30వేల మందిని ఉంచారని కేటీఆర్ చిట్ చాట్ లో తెలిపారు. జైల్లో కవిత చాలా ఇబ్బంది పడుతున్నారు కానీ జైలుకు వెళ్లి వచ్చిన వారు భవిష్యత్ లో పెద్ద లీడర్లు అయిన ప్రచారం కూడా ఉందని ఆయన గుర్తు చేశారు.

#### మార్చి పదిహేనో తేదీన కవితను అరెస్ట్ చేసిన ఈడీ

6లో

# స్వచ్ఛమైన ప్రాణవాయువు పచ్చదనం పెంపుతోనే సాధ్యమవుతుంది.

**- కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్**



**కూకట్ పల్లి(ప్రశ్నన్యూస్)** కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ రాక్ గార్డెన్ పార్క్ (సున్నం చెరువు పార్క్) లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ స్వచ్ఛమైన ప్రాణవాయువు పచ్చదనం పెంపుతోనే సాధ్యమవుతుందని, పర్యావరణ అసమతుల్యతతో కాలుష్య సమస్యలు తలెత్తుతున్నాయని, దీంతో కొత్త కొత్త రోగాలకు దారితీస్తుందని, మానవులకు ఎంతో చేటు చేస్తున్నాయని రేపటి తరానికి పరిశుభ్రమైన గాలి నీరు అందించడమే లక్ష్యంగా చేసుకుని ఒక ఉద్యమంలా చెట్లు నాటాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఓ ప్రసాద్, యుబిడి సిబ్బంది, ఎస్ఎఫ్ఏలు, ఆర్పిలు, పెసరి సంజీవరెడ్డి, బొల్లు శ్రీనివాసరావు, విట్టలయ్య, టీవీఎస్ రాజు, రుణంకి జగన్నాథం, విజయ్ గౌడ్, మాధవచారి, రవీందర్ రెడ్డి, గుత్తికొండ రామకృష్ణ, సత్యనారాయణ, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ ఉద్రిక్తత పరిస్థితులపై తెలంగాణలో నిఘా: తెలంగాణ డిజేపీ జితేందర్




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ప్రజల భద్రత, రక్షణకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని డీజీపీ జితేందర్ అన్నారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డేటా సెక్యూరిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'హ్యాకథాన్-2024' కార్యక్రమాన్ని బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ బంగ్లాదేశ్ ఉద్రిక్తత పరిస్థితుల దృష్ట్యా హైదరాబాదులో నిఘా పెట్టామన్నారు. ప్రస్తుతం డిజిటల్ ఎరాలో సైబర్ సెక్యూరిటీ ప్రధానంగా మారిందన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటైనప్పటి నుంచి చాలా కేసులను ఛేదించామని తెలిపారు. సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలకు తిరిగి నగదు చెల్లింపులు చేశామని వివరించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో లోక్ అదాలత్‌ల వ్యవస్థ ద్వారా 2024 మార్చి నుండి జూలై వరకు సైబర్ మోసానికి గురైన బాధితులకు 85.05 కోట్ల రీఫండ్‌ను అందజేశామని తెలిపారు. ఈ హ్యాకథాన్లో దేశ విదేశాల నుంచి సుమారు పదివేల మంది పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్లో ఇలాంటి కార్యక్రమాలు ఇంకా నిర్వహిస్తామని డీజీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, తదితర అధికారులు పాల్గొన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ మాట్లాడుతూ చదువుకున్న వాళ్ళే ఎక్కువగా సైబర్ క్రైమ్‌కు గురవుతున్నారని అన్నారు. 70 శాతం సైబర్ క్రైమ్ బాధితులు బాగా చదువుకున్న వాళ్ళే ఉంటున్నారన్నారు. ఐటీ ఉద్యోగులే 56 శాతం సైబర్ క్రైమ్ బాధితులుగా ఉంటున్నారని తెలిపారు. ఈ హ్యాక్‌థాన్‌లో 20 దేశాలకు చెందిన వారు ఆన్‌లైన్‌లో పార్టిసిపేట్ చేస్తున్నారన్నారు. ఈ హ్యాక్‌థాన్‌లో గెలిచిన వారితో సైబర్ సెక్యూరిటీ బ్యూరో కలిసి పని చేస్తుందన్నారు. సైబర్ సెక్యూరిటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ ఐటీ ఎలక్ట్రానిక్స్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రతీ నిమిషానికి రెండు సైబర్ క్రైమ్ కేసులు నమోదవుతున్నాయన్నారు. ఇంకా చాలా మంది సైబర్ క్రైమ్‌కు గురైనా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడం లేదన్నారు. గతేడాది సైబర్ క్రైమ్ వల్ల 7,500 కోట్ల రూపాయలు కోల్పోయారన్నారు. ఈ హ్యాక్‌థాన్‌లో చాలా మంది పార్టిసిపేట్ చేయడం మంచి పరిణామమన్నారు. ఏ ప్రొడక్ట్ తయారు చేసినా సెక్యూరిటీ ప్రధానంగా ఉండేలా చూసుకోవాలని డీజీపీ జితేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిపి జితేందర్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో శిఖా గోయెల్, భారత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి భవేష్ మిశ్రా, భారత ప్రభుత్వ ఐ.టి. ప్రతినిధి నరేంద్ర నాథ్, టి.జి.సి.ఎస్.బి. ఎస్.పి. హర్షవర్ధన్, టి.జి.సి.ఎస్.బి. సైబర్ క్రైమ్ ఎస్.పి. దేవేందర్ సింగ్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**- ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో..**




**దుమ్ముగూడెం (ప్రశ్న న్యూస్ )** మండల వ్యాప్తంగా ప్రతి ఆదివాసి గ్రామంలో గ్రామ పటేల్తో పూజారులతో ఆకుపచ్చ జెండా ఎగురవయించి వివిధ గ్రామాల నుండి ఆదివాసి ప్రజానీకం భారీ ఎత్తున దుమ్ముగూడెం మండల కేంద్రంలో లక్ష్మీనాగారం అయినటువంటి ఎస్బిఐ బ్యాంకు ముందు నుండి ములకపాడు పీహెచ్ సి గౌడ్ నందు కొమ్ము డోలు నృత్యాలతో నేల సన్నాయిలతో ఆదివాసీ నాయకులు ఆదివాసి ప్రజానీకంతో ర్యాలీగా ప్రదర్శన నిర్వహిస్తూ సభ వేదిక వద్దకు చేరుకోవడమైనది. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలు ఎవరికి వర్తిస్తున్నాయి ఎవరికి వర్తించట్లేదని కోణంలో మాట్లాడడం జరిగినది ఆదివాసులకు ఉన్నటువంటి బలమైన హక్కు చట్టాలను వినియోగించుకోవాలని వాపోయారు రానున్న రోజుల్లో జాతి మనుగడ కోసం పోరాటం చేయాలన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని ఈ యొక్క మండలంలో ఆదివాసి గ్రామాల కోసం వారి అభివృద్ధి కోసం ప్రభుత్వాలతో చర్చించి అభివృద్ధికి తోడ్పడతానని మాట్లాడడం జరిగినది జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టులో కొట్టుమిట్టాడుతున్న తరుణం కనిపిస్తుందన్నారు అటువంటి జీవోలను కాపాడాల్సిన బాధ్య ఆదివాసి సంఘాలపై ఉందని ఆయన చెప్పారు

# వక్ఫ్ చట్టంలో మార్పులు తగవు

**రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ నేత నయీమ్ ఖురేషి**

**- సివిల్ లిమిటేషన్ యాక్ట్ తో వక్ఫ్ బోర్డ్ కి ఆస్తులు మిగలవు**



**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** బుధవారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు 40 పాయింట్లు సవరణ చేయడానికి ప్రయత్నిస్తున్నారని, 1995 ఒక బోర్డ్ యాక్టు 2013 లో కూడా సవరణలు చేశారని, ఇవి భారతీయ ముస్లింలకు సంబంధించిన ఆస్తులని వక్ఫ్ అంటే గిఫ్ట్ ఇది మా పూర్వికుల ఆస్థి అని, సెక్షన్ 38 ప్రకారం టైటిల్ డిడ్ ప్రకారం ఒక బోర్డుకి అందించడం జరుగుతుందని, రాబోయే కాలంలో ముస్లింలకు ఉపయోగపడేలా మస్జిద్లు, మదర్సాలు, ఈద్గా, ఖబరస్థాలకు ఇచ్చారన్నారు. ఈ బిల్లును ముస్లిం సమాజం వ్యతిరేకిస్తుందని నయీమ్ ఖురేషి అన్నారు. ఈ బిల్లును పార్లమెంట్లో ఇండియా కూటమి మొత్తం వ్యతిరేకించిందని గుర్తు చేశారు. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్లో 13 మందిగా ఉండే సభ్యులను 23 మందికి పెంచాలని చూస్తున్నారని, ఈ ఆస్తులన్నీ ముస్లింలకు సంబంధించినవని కానీ వీటి కమిటీలో హిందువులను సభ్యులుగా చేర్చాలనుకోవడం సమంజసం కాదన్నారు. హిందూ దేవాలయ కమిటీల్లో ఎవరు ముస్లింలు లేరని ముస్లిం వక్ఫ్ బోర్డులో హిందువులను చేర్చి ముస్లింల హక్కులను కాలరాయడం మూర?త్వమేనన్నారు. రాజకీయంగా లబ్ధి కోసం ఈ బిల్లు ప్రతిపాదన చేస్తున్నారని, రాబోయే నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఇలా చేస్తున్నారని హర్యానా ,హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్,వక్ఫ్ బోర్డ్ ఆస్తులను అధికారాలను తీసుకెళ్లి జిల్లా కలెక్టర్ చేతిలో పెట్టడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. ఎలాగైతే వ్యవసాయ బిల్లు వెనక్కి తీసుకున్నారో ఈ బిల్లు కూడా వెనక్కి తీసుకోవాలని, లేకపోతె ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ మెహెమూద్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ కరీం పాషా, టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్ షైక్ జానీ పాషా, అసెంబ్లీ ఇంచార్జి ప్రెసిడెంట్ ఎండీ గౌస్ మొయినుద్దీన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ దావుద్, టౌన్ సెక్రటరీ ఫయాజ్యుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ ఎండీ అక్బర్, మైనారిటీ జనరల్ సెక్రటరీ ఎండీ ఖమర్, టౌన్ ఆర్గనైజర్ సెక్రటరీ మైనారిటీ ఎండీ ఖాదర్, ఫటన్ ఖాన్, స్యద్ ఫయాజ్యుద్దీన్, స్యద్ తాజుద్దీన్, మైనారిటీ లీడర్ ఏఎస్.జే మాజీ ఆదక్షులు అమీరుద్దీన్, బాబుజని, ఎండీ జమాల్ తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటండి పచ్చదనాన్ని పెంపొందించండి

**- జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్**



**పటాన్ చెరు (ప్రశ్న న్యూస్)** జిన్నారం మండలం వావిలాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎంపిఓ రాజ్ కుమార్, గ్రామ కార్యదర్శి,గ్రామస్తులతో కలిసి మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని తెలిపారు.అలాగే గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించే విధంగా విరివిగా మొక్కలు నాటాలని దానివల్ల సకాలంలో వర్షాలు కురుస్తాయని,ప్రతి పౌరుడు ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి గ్రామానికి పచ్చదనాన్ని అందించాలని ప్రజలకు సూచించారు.మొక్కలు పెంచడం ద్వారా గాలిలో కాలుష్య ప్రభావం తగ్గిపోయి ఆక్సిజన్ శాతం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ రాజ్ కుమార్ వావిలాల పంచాయతీ సెక్రెటరీ,మాజీ వార్డు సభ్యులు, నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులు దూరం

**- కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు**



**కూకట్ పల్లి,(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చివరి రోజు వనమహోత్సవం సందర్భంగా (హార్టికల్చర్) యుబిడి ఇన్చార్జి సమత ఆధ్వర్యంలో బాలాజీనగర్ డివిజన్ లోని వార్డ్ కార్యాలయంలో బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, జీహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రమేష్ తో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి తమ వంతుగా కృషి చేయాలని ఇంటి ముందు మొక్కలు నాటి ఇంటి వాతావరణాన్ని ఆహ్లాదకరంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టాక్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జవాన్ అహ్మద్, ఎస్ఎఫ్ఏ చిరంజీవి, భాస్కర్ రావు, ఆర్పిలు జగదేవి, ఉష రాణి, జోజొమ్మ, శైలు, ఈశ్వరి, మహాలక్ష్మి, విజయలక్ష్మి , శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాజేడులో ప్రపంచ ఆదివాసుల దినోత్సవం



**వాజేడు (ప్రశ్న న్యూస్ )** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహం వద్ద ప్రపంచ ఆదివాసుల దినోత్సవం ఆదివాసి సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. వాజేడు నాగారం మాజీ సర్పంచ్ బోదేబోయిన కృష్ణ జెండా ఆవిష్కరించి, ప్రసంగించారు. ఆదివాసి వారసత్వ సంస్కృతి సాంప్రదాయాలు, ఆదివాసిల భాష, వేషాదరణ భవిష్యత్తు తరాలకు అందించాలని, ఆదివాసి తెగలు అంతరించిపోయే ప్రమాదం ఉన్నందున, ఆదివాసీలు ప్రపంచంలోనే అరుదైన తెగలు, ఆదివాసీలను రక్షించుకోవడం ప్రపంచానికి అవసరమని, 1982 సంవత్సరంలో జెనీవా జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఆదివాసీలకు గుర్తింపునిస్తూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసుల దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించినట్లు, 1994 సంవత్సరం నుండి ప్రపంచ ఆదివాసుల దినోత్సవం జరుపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, డాక్టర్ కొమరం మహేందర్ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పాయం జానకి రమణ, జిల్లా కార్యదర్శి సిద్దబోయిన సర్వేశ్వరరావు,గొండ్వాన సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు చింత మోహన్, ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు, టింగ బుచ్చయ్య, జిల్లా నాయకులు బోధ బోయిన సురేష్, ఆదివాసి నవనిర్మాణ సేన, జిల్లా నాయకులు నల్లబోయిన సర్వేశ్వరరావు, ఎట్టి విద్యాసాగర్ మండల అధ్యక్షులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు అందుబాటులో బిఎస్ఎన్ఎల్ సేవలు

**- బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల అవగాహన ర్యాలీ**




**కాప్రా(ప్రశ్న న్యూస్)** అతి తక్కువ ధరలతో బిఎస్ఎన్ఎల్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్ ఏరియా-1 ఏజీఎం ఎ.బాలకృష్ణ పేర్కొన్నారు. బిఎస్ఎన్ఎల్ సేవలపై శుక్రవారం ఉద్యోగులు నిర్వహించిన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. టెలికాం రంగంలో ప్రైవేటు సంస్థల కంటే బిఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలనుఅందజేస్తుందన్నారు. ప్రైవేట్ సంస్థలు ప్లానరేట్లను భారీగా పెంచినప్పటికీ, బిఎస్ఎన్ఎల్ పాత రేట్లని కొనసాగిస్తుందన్నారు. ఇటీవల నెల రోజుల్లో 2.31 లక్షల మంది బిఎస్ఎన్ఎల్ సేవలను కొత్తగా పొందారని ఆయన వెల్లడించారు. దీంతో మొబైల్ సేవలతో పాటు ఫైబర్ నెట్వర్క్ లో బిఎస్ఎన్ఎల్ సేవలను మరింత విస్తృతపరిచామన్నారు. ఇక ఇంటింటికి ఫైబర్ నెట్వర్క్ 20 ప్లాన్లతో ఇంటర్నెట్ సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆత్మ నిర్బంధ్ భారత్ లో భాగంగా బిఎస్ఎన్ఎల్ సరికొత్త పరిజ్ఞానంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ లోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి రాధిక చౌరస్తా, ఏ.ఎస్.రావు నగర్ మీదుగా తిరిగి ఈసీఐఎల్ వరకు ప్రదర్శననిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఏజీఎం ఏ ఎన్ వి ఏ ప్రభాకర్ రావు, ఎస్ డి ఈ శ్రీ కృష్ణ, బిఎస్ఎన్ఎల్ అధికారులు కే రాజేశ్వరరావు, చంద్రశేఖర్, రఘునందన్, సంతోష్ బాబు, రాకేష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంను గత ప్రభుత్వాలు మోసం చేసాయి




పోలవరం (ప్రశ్న న్యూస్) ఏపీ గిరిజన రైతు కూలి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పోలవరం మండల కేంద్రం ఏటిగట్టు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రపంచం ఆదివాసి గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా రైతు కూలి సంఘం నాయకులు రామారావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులైన గిరిజనులకు అన్యాయం చేశాయున్నారు. పూర్తిస్థాయిలో పునరవాసం కల్పించకుండా మోసం చేశాయని మండిపడ్డారు.

## చెట్లు నటుదాం..పచ్చదనాన్ని పెంచుదాం

**- కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా**



**కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్)** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ కాలనీలో స్వచదన పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మూసా పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటీ, వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోసిన్, నహీం, హల్లు, శివప్రసాద్ , టీంకు, ఖాజా, పాషా తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి మహా పాదయాత్ర

# నిర్విఘ్నంగా సాగాలి

- ఇరవై ఏళ్లుగా సీసాల రాజు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక యాత్ర ఎండిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్
- శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త బృందాన్ని సత్కరించిన ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు,మాదిరి ప్రిథ్వీరాజ్



**పటాన్ చెరు (ప్రశ్న న్యూస్)** సీసాల రాజు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త బృందం చేపట్టిన 20వ మహా పాదయాత్ర శుక్రవారం ప్రారంభమైంది.ఈ సందర్బంగా ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు,మాదిరి ప్రిథ్వీరాజ్ పాదయాత్రగా వెళ్తున్న సీసాల రాజుకి,భక్త బృందానికి పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించారు.పటాన్ చెరు పట్టణంలోని మహంకాళి దేవాలయం నుంచి తిరుమల తిరుపతి వరకు ఈ పాదయాత్ర కొనసాగనుంది. ఈ సందర్బంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ సీసాల రాజు చేపట్టిన తిరుమల తిరుపతి మహా పాదయాత్ర నిర్విఘ్నంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త బృందం కాలినడకన తిరుమలకు బయలుదేరారు.కాగా గత ఇరవై ఏళ్లుగా సీసాల రాజు ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర కొనసాగుతుండటం విశేషం.

## కన్నుల పండుగగా ప్రపంచ

# ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**పోలవరం( ప్రశ్న న్యూస్)** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం ఐ టి డి ఏ కోట రామచంద్ర పురం నందు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధ్యక్షతన పి. ఓ శ్రీను కుమార్ అధికారులు , ఆదివాసీ టీచర్స్ యూనియన్, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించడభడాయి. కార్యక్రమం లో ట్రైబల్ స్కూల్స్ కాలేజెస్ నుండి వచ్చిన విద్యార్థులు విద్యార్థినిలు ట్రైబల్ సంస్కృతికా కార్యక్రమలు నృత్యలతో కన్నులవిందులావుగా నిర్వహించారు అనంతరం అన్ని రంగాలలో రాణించిన వారికీ ప్రోచాహకాలు అందించారు.ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు కలెక్టర్ వెట్రి సెల్వి జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి ఈ ఎక్స్ డి సి సి బి చైర్మన్ కరాటం రాంబాబు రాష్ట్ర జనసేన పార్టీ పి ఎ సి చైర్మన్ గంటసాల. వెంకటలక్ష్మి ఏలూరు జిల్లా జనసేన పార్టీ ప్రెసిడెంట్ నారా శేషు ఏలూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి కరాటం సాయి గడ్డమనుగు రవి ఐ టి డి ఏ పి ఓ శ్రీను కుమార్ డి డి ఐ పుడొచ్చిరా హాస్పిటల్ టి డి ఏ అన్ని డిపార్ట్మెంట్ అధికారులు, పోలవరం డి.ఎస్.పి సురేష్ ఆదివాసీ నాయకులకు సంఘాలు ఎన్ డి ఏ ప్రెసిడెంట్స్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వేచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటిన రెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ మండల రెడ్డిపల్లి గ్రామంలో మొక్కలు నాటిన రెడ్డిపల్లి మాజీ ఉప్ప సర్పంచ్ అశోక్ గౌడ్ . ప్రతి ఒక్కరూ గ్రామన్ని, స్వచ్ఛతను పచ్చదనం వైపు ముందడుగు వేసేలా చూడాలన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వము గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత మరియు పచ్చదనాన్ని పెంపొదించడం ద్వారా గ్రామీణ్ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చడానికి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం చివరి రోజు మొక్కలు నాటడం జరిగింది అన్నారు.గ్రామపంచాయతీల్లోని అన్ని కుటుంబాలు శుక్రవారం డ్రై డేగా పాటించాలి. ఇంటి ఆవరణలో నిలిచిపోయిన నీటిని తొలగించడం జరిగింది. తన సొంత డబ్బులతో గ్రామంలో విధి దిపాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, మహేష్ గౌడ్, రఘు గౌడ్ గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో శుక్రవారం స్థానిక ఎన్నికల సన్నద్ధం పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం స్థానిక ఎన్నికల కు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సంఘం నిబంధనలను తప్పకుండా పాటిస్తూ సన్నద్ధం కావాలన్నారు.నూతన వార్డుల ఏర్పాటు, వార్డుల విభజన, జనాభా, లింగ నిష్పత్తి ప్రాతిపదికన రికార్డు చేయాలన్నారు.రిజర్వేషన్ల అంశం ప్రభుత్వ పరిధిలో ఉన్నందున , తదుపరి ప్రభుత్వ ఆదేశాలు వచ్చేంతవరకు గ్రామా ,మండల స్థాయిలో సమాచారాన్ని క్రోడీకరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ఎంపీ ఓలు, ఎంపీడీవోలు, ఆపరేటర్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం లోపం శరీరం ఎదుగుదలపై

# అవగాహన సదస్సు



గద్వాల(ప్రశ్నన్యూస్)ఎర్రవల్లి మండల కేంద్రం బీచుపల్లి రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ ఛాంపియన్ రెండు రోజుల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్. ఎస్ .ఎఫ్. పి సూపర్వైజర్ సప్లమెంటరీ ఫీడింగ్ అధికారుల పర్యవేక్షణ లో పోషకాహారం లోపం వలన జరిగే అనర్థాలను, ఉపయోగాలా, పై ఆశా వర్కర్ ఏఎన్ఎం, అంగన్వాడీ లకు సామూహికంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వారికి గ్రామాలలో పిల్లలు ,చిన్నారులు శారీరకంగా ఎదుగుదల లేకుండా వయసుకు తగ్గ బరువు లేకపోవడం, అధిక బరువుతో ఉండడం, రక్తహీనతతో వయసుకు సంబంధం లేకుండా శారీరకంగా న్యూట్రిన్స్ లోపాలతో అవగాహన లేకుండా వివిధ గ్రామాలలో జీ రో టు ఫైవ్ ఇయర్స్ చిన్నపిల్లలు తెలియక ఇబ్బందులకు గురి అవుతుంటారు వారి కోసం మనమందరం కలిసి అలాంటి వారిని గుర్తించి వారి గృహాలను సందర్శించి క్షేత్రస్థాయిలో అంగన్వాడీలో ఆశా వర్కర్లు కలిసి కట్టుగా పనిచేసి ఈ యొక్క లోపాలను ఉన్నవారిని గుర్తించి సమర్థవంతంగా తగ్గించడం గురించి ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ సంధ్య జిల్లాస్థాయి పోషణ అభియాన్ నుండి రఘునందన్ డ.బ్ల్యూ హెచ్ ఓ కోఆర్డినేటర్ సురేష్, ఎం పి హెచ్ ఈ ఓ శేఖర్, హెల్త్ సూపర్వైజర్ వెంకటేష్ ఎస్ ఎస్ ఎఫ్ ఈ రెండు రోజుల కార్యక్రమం పైన పూర్తి స్థాయిలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండలం ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు తదితర అధికారులు పాల్గొనడం జరిగింది.

## నాగుల పంచమి సందర్భంగా నాగ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నాగుల పంచమి సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని కట్టకింద హనుమాన్ దేవాలయం వద్ద గల మల్లం చెరువు వద్ద పుట్టలో పాలు పోసి పండ్లు, పసుపు కుంకుమతో నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం ప్రారంభమైన సందర్భంగా ముందుగా మహిళలు అందరికీ నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రావణమాసం అంటేనే పసుపు కుంకుమలతో అమ్మవారిని పూజించడం అని అన్నారు, ఈరోజు పుట్టకు పాలు పోయడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం అని అన్నారు, నాగుల పంచమి రోజు నాగదేవత ఆరాధనకు ఎంతో ప్రాముఖ్యత ఉంది అని అన్నారు. నాగ పంచమి రోజున నాగదేవతతో పాటు శివుడిని పూజించడం వల్ల కాలసర్ప దోషంతో సహా జీవితంలోని అన్ని సమస్యలు తొలగిపోతాయని, జీవితంలో సుఖసంతోషాలు కలుగుతాయని అన్నారు. ప్రతి సంవత్సరం మల్లం చెరువు వద్ద ఉన్న పుట్టలో పాలు పోయడం నాగదేవతను చేయడం జరుగుతుందని అన్నారు. శ్రావణమాసంలో అక్కచెల్లెళ్లు అందరూ పూజలు చేయడం జరుగుతుంది. అదేవిధంగా అందరికీ మంచి జరగాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి,సుఖసంతోషాలతో ఉండాలని నాగుల పంచమి రోజు నాగ దేవతను కోరుకున్నట్లు తెలిపారు. మీరు వెంట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రకళ, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్ జయరాజ్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజాగౌడ్, నాయకులు లింగారెడ్డి ప్రభు రెడ్డి, మధు షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి

- పటాన్ చెరు డివిజన్ పర్యటనలో కలెక్టర్ వల్లూరి క్రాంతి
- స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ
- రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందికి ఆదేశం



**పటాన్ చెరు (ప్రశ్నన్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పటాన్ చెరు డివిజన్ పరిధిలో పర్యటించారు.స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ తో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు అయ్యేలా జిహెచ్ఎంసి సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐదు ముఖ్య అంశాలైన వ్యర్థాల తొలగింపు,దోమల నివారణ,చెరువుల పరిరక్షణ, డ్రైనేజీ నాలాల శుభ్రత,వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల్లో ప్రభుత్వ సిబ్బంది పాల్గొంటూ ప్రజలను కూడా మమేకం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిహెచ్ఎంసి సిబ్బందితో మాట్లాడారు.అనంతరం పటాన్ చెరు డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కలెక్టర్ క్రాంతి స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఆసుపత్రిలో రోగులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యంలో కానీ మౌలిక సదుపాయాల విషయంలో కానీ ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ కుమార్,ఎమ్మార్వో రంగారావు,ఎంపిడిఓ యాదగిరి, ఎస్ఎస్ వెంకటేశ్వర్లు,ఏఈ శివకుమార్,జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా

## 'స్వచ్ఛదనం - పచ్చ దనం' కార్యక్రమం

- మాజీ జెడ్పీ చైర్ పర్సన్ గద్వాల నియోజక వర్గ
- కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరితమ్మా
- గద్వాల మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్



గద్వాల( ప్రశ్నన్యూస్) జిల్లాలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం భాగంగా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ గద్వాల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో దౌదర్పల్లి దౌల్ సాబ్ దర్గా దగ్గర స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ%శీ%లో బాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఇంట్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. మొక్కలు ప్రజలకు పంపిణీ చేసి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.'అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకు అవకాశాలు చాలా ఉన్నాయి. అందుకే ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ద్వారా పల్లెలు, పట్టణాలు శుభ్రంగా ఉంటాయని, దాని వల్ల కాలుష్యం తగ్గే అవకాశం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. మనమందరం కూడా చెట్లు ఎక్కువగా నాటాలి. అప్పుడే కాలుష్యాన్ని నియంత్రించే అవకాశం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇసాక్, ధరూర్ జెడ్పీటీసీ పద్మ వేంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అనిత నర్సింహులు డిటిడిసీ, వెంకట్రామిరెడ్డి, మధుసూధన్ బాబు, జయమ్మ కొటేశ్, టీ న్ ఆర్ జగదీష్, శారద సురేష్, పెదోడ్డి రామకృష్ణ, డి ఆర్ శ్రీధర్, నరహరి గౌడ్, మధు, ధరూర్ శ్రీను, తెలుగు శ్రీనివాసులు, రామకృష్ణ, రఘు రెడ్డి, ఈశ్వర్ కొండపల్లి, రాధాక్రిష్ణ, సుధాకర్ రెడ్డి ధరూర్, అనండ్, తిమ్మప్ప, రవీందర్ రెడ్డి, రాము, పట్టణ కాన్సిలర్లు, మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో సూపర్ స్టార్

# మహేష్ బాబు జన్మదిన వేడుకలు

**నంద్యాల** మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో సూపర్ స్టార్ మహేష్ బాబు వీరభిమాని నాసిర్ పఠాన్ , మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగళ్ళపాడు వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాసిర్ పఠాన్ మాట్లాడుతూ మహేష్ బాబు జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహేష్ బాబు ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని , తన పుట్టినరోజు సందర్భంగా వందలాదిమందికి ఉచితంగా మరెంతో మందికి గుండె ఆపరేషన్లు చేయించాలని మనసారా దేవుణ్ణి కోరుకుంటున్న అని తెలిపారు. పసుపుల మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ వీరి సేవా కార్యక్రమాలు అనేక రూపాలుగా నేడు రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులను ఆదుకొనుట, అన్నదానం నిర్వహించుట, కరోనా సహాయములో వివిధ సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాసిర్ పఠాన్ , పసుపుల మధుసూధన్ రెడ్డి , అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు , ఫసక్ బాలాజీ , అబ్దుల్ మునాఫ్ , ఎక్ట్రానిక్ బాషా , మాలి భాష ( చికెన్ సెంటర్) , అజ్జు , సమీా , పాములేటీ , సర్దార్ , ( ఫుట్ వేర్ ) జాని , వృద్ధులు , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ్ నగర్ కాలనీకి నీటి సమస్య తీర్చాలి

**తాడేపల్లిగూడెం** పడాల గ్రామసభలో కూటమి నాయకుల తీర్మానం పడాల శ్రీరామ్ నగర్ కు ప్రతిరోజు మంచినీటి ని అందించాలని పడాల కూటమి నాయకులు గ్రామసభలో తీర్మానించారు. తాడేపల్లిగూడెం మండలం పడాల గ్రామ పంచాయతీలో శుక్రవారం పిఓపిఆర్డి ఎం వెంకటేశ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు కామిశెట్టి ఉమాశంకర్, కామిశెట్టి శ్రీను, తన్నీటి సాల్మన్ రాజు, పులి గోపాలకృష్ణ, కొల్లాటి శివలు శ్రీరామ్ నగర్ లో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యను తీర్చాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో నాయకులంతా శ్రీరామ్ నగర్ కాలనీలో ఫిల్టర్ బెడ్లు పూర్తికావడానికి రెండు నెలల వరకు పడుతుందని ఆ సమయం వరకు గ్రామం నుంచి మంచినీరు అందించే ఏర్పాటు చేయడానికి అంగీకరించారు. గ్రామ సభలో మరిన్ని అంశాలను ప్రజల సమస్యలను చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు పులి దత్తుడు ప్రసాద్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ శాసనసభకు రావాలి

**చెబ్రోలు** రాష్ట్ర శాసహనసభలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన శాసనసభ సభ్యులకు సభలో మాట్లాడే అవకాశం ఇస్తున్నట్లే మాజీ ముఖ్యమంత్రి,పులివెందుల ఎమ్మెల్యే వైయస్.జగన్మోహన్ రెడ్డికి కూడా సభలో మాట్లాడే అవకాశం ఇస్తానని, ఆయన శాసనసభకు హాజరుకావాలని కోరుకుంటున్నానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. పిఠాపురం నియోజకవర్గం చెబ్రోలువద్ద గల మాజీ ఎమ్మెల్యే వర్మ గెస్ట్ హౌసుకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వచ్చారు. .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును ఘనంగా సన్మానించారు.అనంతరం అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడుతూ.,త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్యేలందరికీ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## అన్నవరం సత్యదేవుని ధ్వజస్తంభం స్వర్ణమయం

**అన్నవరం** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం అణివేటి మండపంలోని ధ్వజ స్తంభానికి స్వర్ణమయం మేఖలాలు, సుదర్శన్ చక్రం వంటి పనులు గురువారంతో పూర్తయింది.

శుక్రవారం ఉదయం 10 గంటలకు ధ్వజ స్తంభానికి అమర్చిన స్వర్ణ మేఖలాలు, సుదర్శన చక్రానికి ఇంచార్జ్ ఈవో రమేష్ బాబు ఆధ్వర్యంలో అర్చకులు వేద పండితులు పురోహితులు ప్రత్యేక పూజలు చేసి 11 గంటలకు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. 300 కిలోల రాగితో రూపొందించిన ధ్వజ స్తంభానికి, తాపడానికి 1800 గ్రాములు బంగారం, అయిందని దేవస్థానం అధికారులు తెలియజేశారు. నెల్లూరుకు చెందిన దాతలు సహాయంతో మూడు కోట్లతో నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట, దానికి స్వర్ణకవచం పనులు గత సంవత్సరం ప్రారంభం అయిన సంగతి విధితమే. ఈ ధ్వజస్తంభం కవచాల పనులను చెన్నైకి చెందిన స్మార్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో బంగారు పూత పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరుకు చెందిన ధ్వజస్తంభ దాత దంపతులు, ఏఈఓ దామెర్ల కృష్ణారావు, నాగభట్ల రవి శర్మ, పాలంకి పట్టాభిరామమూర్తి ( పెదపండు) అర్చకులు కోట సుబ్రహ్మణ్యం, దత్తు శర్మ, సుధీర్ కుమారు తదితరులు పాల్గొన్నారు.

## దివిసీమకు పెరుగుతున్న వరద ఉద్ధృతి

**అవనిగడ్డ** దివిసీమకు వరద ఉద్ధృతి పెరుగుతోంది. వరద ప్రవాహానికి అవనిగడ్డ, పాత ఎడ్లంక కాజ్ వే కొట్టుకుపోయింది. అవనిగడ్డ, పాత ఎడ్లంక గ్రామాల మధ్య రాకపోకలు నిలిచాయి. గ్రామస్తుల రాకపోకల కోసం తాత్కాలికంగా పడవలను ఏర్పాటు చేసారు రెవెన్యూ సిబ్బంది. కాజ వే కొట్టుకుపోయిన ప్రదేశాన్ని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. వరద తగ్గే వరకు అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసారు. కాజ్వే కొట్టుకుపోవడంతో నదిలోకి జనాభా ఎవరు వెళ్లకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటుచేసారు.

## మునిసిపల్ రెవెన్యూ అధికారి

# ఇంటిపై ఏసీబీ దాడి

**నిజామాబాద్** మున్సిపల్ కార్పోరేషన్ రెవెన్యూ ఆఫీసర్ నరేందర్ ఇంటిపై ఎసిబి దాడులు జరిపింది. ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు ఆరోపణలు రావడంతో సోదాలు జరిగాయి. విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# అడవుల పెంపుకు కృషి చేయాలి

**– ఎమ్మెల్యే కోరం కనకయ్య...**

**భద్రాద్రి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో అటవీశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు మునిసిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, డిఎస్పీ చంద్రబాను, ఎఫ్ డి ఓ వెంకన్న, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు... ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీలో ప్రజాప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు... అనంతరం ఇల్లందు నేచర్ పార్క్ కోరగుట్ట ప్రాంతంలో ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ అధికారులు మొక్కలను నాటారు.. అనంతరం ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ... వనాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఒకనాడు పచ్చని అడవులతో స్వచ్ఛమైన గాలి లభించే పరిస్థితి ఉందని నేడు అడవులు తగ్గి ఆక్సిజన్ కొనుక్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రిలియన్స్ పేరిట మోసం

**భద్రాద్రి కొత్తగూడెం** ఇల్లందు పట్టణం రెండవ వార్డ్ కు చెందిన విశ్రాంత సింగరేణి ఉద్యోగి కందగట్ల బిక్షపతి కి రిలయన్స్ లోన్ పేరిట తన ఫోన్కు ఓ లింకు వచ్చింది. ఆ లింకును నొక్కిన తర్వాత రిలయన్స్ కంపెనీ ప్రతినిధులమని , మీ సిబిల్ స్కోర్ లోనుకు సరిపోయేంత లేదని చెప్పడంతో, మూడు దఫాలుగా వారు పంపించిన క్యూఆర్ కోడ్ కు ఫోన్ పే ద్వారా బిక్షపతి రూ.36,500 పంపించాడు. ఇంకా 18 వేల రూపాయలు పంపిస్తే పది నిమిషాలలో 3 లక్షల రూపాయల లోను మీ ఎకౌంట్లో జమ అవుతాయని మళ్లీ రిలయన్స్ లోన్ పేరిట ఫోన్ రావడంతో.. మోసపోయానని గ్రహించిన బిక్షపతి1930 కి కాల్ చేయగా వారి సూచన మేరకు, గురువారం రాత్రి ఇల్లందు సైబర్ క్రైమ్ పోలీసులకు బాధితుడు బిక్షపతి ఫిర్యాదు చేశాడు..

# రైతు ఆత్మహత్య



**నిజామాబాద్** జక్రాన్ పల్లి మండలం ఆర్గుల్ లో రైతు ఆత్మహత్య కలకలం రేపింది. అప్పుల బాధ తో కుంట రాజేష్ అనే రైతు ఉరి వేసుకున్నాడు. అప్పులు ఇచ్చిన వారు వేధిస్తున్నారంటూ ఆత్మహత్య కు ముందు వాయిస్ మెసేజ్ పంపాడు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు..

**మణుగూరు** ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను మణుగూరు డివిజన్ వ్యాప్తంగా ఆదివాసి జేఏసీ,కుల సంఘాలు ఘనంగా జరుపుకున్నారు. మణుగూరులోని హనుమాన్ టెంపుల్ నుండి ఆదివాసీ జేఏసీ సంఘాలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లోని కొమరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా డోలు వాయిద్యాలు కొమ్ము నృత్యాలు ఆకట్టుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గిరిజన కొమ్ము నృత్యాలో పాల్గొని ఉత్తేజపరిచారు.

# గుంటూరు నగరంలో కార్డాన్ అండ్ సెర్చ్

**– తెల్లవారు జామున మొదలైన సెర్చ్ ఆపరేషన్**

**గుంటూరు** గుంటూరు నగరంలో దాదాపు 145 మంది పోలీస్ సిబ్బందితో సమస్యాత్మక ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గుంటూరు మిర్చి యార్డు సమీపంలో ఉన్న కొత్త కాలనిలో సెర్చ్ ఆపరేషన్ జరిగింది. ఆరు సంవత్సరాల తర్వాత గుంటూరు నగరంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ మళ్లీ మొదలయింది. అనుమానిత వ్యక్తులపై నిఘా పెట్టినట్టు ఎస్పీ వెల్లడించారు. పత్రాలు లేని 18 వాహనాలు సీజు చేసారు. తనిఖీల్లో సి.ఐ లు ఏ.ఎస్పీలు డి.ఎస్పీలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## మంథనిలో ఘనంగా

# నాగుల పంచమి వేడుకలు



**– పుట్టలో పాలు పోసి తమ భక్తిని చాటుకున్న మహిళలు**

**మంథని** నాగుల పంచమి వేడుకలను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో మంథని పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేటలోని శ్రీ నాగులమ్మ ఆలయం తో పాటు, పట్టణంలోని పెంజేరుకట్ట వీధిలోని పురాతన శ్రీనాగమయ్య పుట్ట వద్ద భక్తులు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భక్తులు ఇతర దేవాలయాలను సైతం దర్శించుకున్నారు. గాజులపల్లిలోని శ్రీ సంతాన నాగేంద్రస్వామి ఆలయంతో పాటు పలు గ్రామాల్లోని పుట్టల వద్ద పూలు, పండ్లతో భక్తులు పూజలు నిర్వహించారు. సంతాన నాగేంద్రస్వామిగా మంథని ప్రాంతంలో పేరుగాంచిన శ్రీ సంతానం నాగేంద్ర స్వామి ఆలయంలో గ్రామస్తులతో పాటు ఇతర గ్రామాల నుంచి పెద్దఎత్తున వచ్చిన భక్తులు, పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున ఆలయానికి భక్తులు తరలిరావడంతో ఆలయ ఆవరణ సందడిగా మారింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు. మంథని బోయినిపేటలోని శ్రీ నాగులమ్మ ఆలయంలో మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్కోడా కారు పల్టీ..

# ఇద్దరికి గాయాలు

**రంగారెడ్డి** హయత్ నగర్ లక్ష్మారెడ్డి పాలెం వద్ద జాతీయ రహదారిపై స్కోడా కార్ పల్టీలు కొట్టడంతో కారులో ఉన్న నలుగురిలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరూ స్వల్ప గాయలతో బయటపడ్డారు. హైదరాబాద్ కే బి హెచ్ పి నుండి ఆంధ్రప్రదేశ్ చిలకలూరిపేటకు వెళుతుండగా హయత్ నగర్ లక్ష్ము రెడ్డి పాలెం వద్ద జాతీయ రహదారి పనులు జరుగుతుండగా ఫ్లైఓవర్ నిర్మాణం కోసం తీసిన గుంత వద్ద కారు పల్టీ కొట్టింది.జాతీయ రహదారి పనుల వద్ద ఎలాంటి సైన్ బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో ఇది రెండవ ఘటన జరిగింది. రోడ్డు మరియు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేస్తుండగా అక్కడ ఎటువంటి సైన్ బోర్డ్స్ లేకపోవడంతో కారు అదుపు తప్పు పల్టీ కొట్టిందని బాధితులు తెలిపారు.పనులు జరిగే దగ్గర ఎటువంటి సైన్ బోర్డ్స్ పెట్టని కాంట్రాక్టర్ పై కట్టిన చర్యలు తీసుకోవాలని తాము కూడా కాంట్రాక్టర్ పై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాధితులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిది

**– ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**– ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి – యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేసిన దుద్దిల్ల శ్రీనుబాబు**



**మంథని** కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిదని,దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందటానికి ప్రధాన కారణం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేస్తున్న కృషి కారణమని కాంగ్రెస్ పార్టీ యువ నేత, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు అన్నారు శుక్రవారం పట్టణములో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేశారు. కేక్ కట్ చేసి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీను బాబు యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మే 30వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను శ్రీను బాబు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కల్గిన నాయకునిగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.గత పది సంవత్సరాలు పార్టీ అధికారం లేనప్పుడు పార్టీ అభ్యున్నతి కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు చాలా కష్ట పడ్డారని గుర్తి చేశారు. ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని మహా లక్ష్మి ఆలయంలో దుద్దిల్ల శ్రీను బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మహాలక్ష్మి దేవిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జెమినీ గౌడ్, ఆర్ల నాగరాజు, బండ కిషోర్ రెడ్డి, బర్ల శీను, యూసఫ్ లల్లు, సాదలశ్రీకాంత్, తాటి శ్రీధర్, పోరండ్ల రంజిత్, దాడి క్రాంతి, ఎరుకల సురేష్, మంథని మున్సిపల్ చైర్మన్ పెందు రామా సురేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయిలి ప్రసాద్, పోలు శివ, ఓడ్నాల శ్రీనివాస్, పేరవేణ లింగయ్య యాదవ్, మంతెన సత్యం, ఆరెల్లి కిరణ్ గౌడ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం నిరంతరం జరగాలి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**– ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఆదర్శంగా నిలవాలి**

**– ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన కలెక్టర్, ఎమ్మెల్యే జయశంకర్ భూపాలపల్లి, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిరంతరం జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18, 19 వార్డుల ప్రధాన కూడలిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమన్ని అధికారులు, ప్రజల సహకారంతో జిల్లాలో విజయవంతంగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఐదు రోజులే కాకుండా నిరంతరం జరగాలని సూచించారు. ప్రజలు ఇండ్ల పరిసరాలు, గ్రామాలు, మున్సిపాలిటీలో ప్రతి ఇంటిలో మొక్కలు నాటి సంరక్షిస్తే పచ్చదనం ఏర్పడి మంచి వాతావరణం నెలకొంటుందని కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... ప్రతి ఇంటిలో కచ్చితంగా మొక్కలు నాటి చిన్నపిల్లల మాదిరి చెట్లను కాపాడితే అవి తిరిగి మనల్ని కాపాడతాయని అన్నారు. వానాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనం పెంచి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో సౌకర్యాలు కల్పనకు

# ప్రతిపాదనలు అందించాలి

**– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి, :** గురుకుల, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయపు మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సిపిఓ, ఎస్సి సంక్షేమ, గురుకుల , బిసి, మైనార్టీ, జ్యోతి బా పూలే, విద్యా, పంచాయితి రాజ్, విద్యుత్,మిషన్ భగీరథ, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ శాఖల వసతి గృహల్లో సౌకర్యాలు కల్పనకు మండల ప్రత్యేక అధికారులు, ఆయా శాఖల సంక్షేమ అధికారులు, ఎంపీడిఓలు, తహసీల్దార్లు, ప్రిన్సిపాల్స్ ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. గోడలు తడవడం విద్యుత్ ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, విద్యుత్ అధికారులు తనిఖీ నిర్వహించి విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. బుధవారం నిర్వహించిన సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. లో ఓల్టేజి విద్యుత్ సమస్య పరిష్కారానికి టు ఫేజ్ సరఫరా ఉన్న వసతి గృహాలకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలన్నారు.. మిషన్ భగీరథ ద్వారా ప్రతి గురుకుల, సంక్షేమ పాఠశాలలకు మంచినీరు సరఫరా చేయాలని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా ఆర్. ఓ ప్లాంట్ లను ఏర్పాటు చేయాలని, సోలార్ వాటర్ హీటర్లు, సోలార్ సిస్టమ్, గురుకుల పాఠశాలలో ప్రహరీ గోడ, భవనలాలులో లికేజీలు, కిచెన్ షెడ్, ఫెన్సింగ్, గేట్లు, ఏర్పాటుకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.సంక్షేమ హాస్టల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కిటికీలు, తలుపులు, మరుగుదొడ్లు మరమ్మత్తులకు, నూతన నిర్మాణాలకు ప్రతిపాదనలు అందజేయాలని ఆదేశించారు. ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్న హాస్టళ్లకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత యజమానులదేనని యజమానుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ శామ్యూల్, ఎస్సి, బిసి సంక్షేమ అధికారులు సునీత, శైలజ, పంచాయతి రాజ్ ఈ ఈ దిలీప్, డీఈఓ రాజేందర్, ఎస్సి జిల్లా సమన్వయ అధికారి భిక్షపతి, విద్యుత్ డి ఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ఆపలేదని కండక్టర్‌పైకి పాము విసిరిన వృద్ధురాలు



**హైదరాబాద్** చెయ్యెత్తినా ఆర్టీసీ బస్సును ఆపలేదని ఓ వృద్ధురాలు నానాహంగామా చేసింది. అధిక మోతాదులో మద్యం సేవించి, మత్తులో తూగు తూ ఖాళీ బీరు సీసాతో బస్సు అద్దం పగలగొట్టింది. తన వెంట తీసుకొచ్చిన పామును బస్సు కండక్టర్‌కి విసిరింది.ఈ షాకింగ్ హైదరాబాద్ విద్యానగర్‌లో ప్రధాన రహదారిపై గురువారం సాయంత్రం చోటు చేసు కుంది. సీఐ జగదీశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం. హైదరాబాద్‌లోని నగరం లోని దమ్మాయిగూడకు చెందిన బేగం అలియాస్ ఫాతిమా బీబీ అలియాస్ అసీం (65) గురువారం సాయంత్రం విద్యానగర్ చౌరస్తాలో దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన 107 ఎ/ఒ నంబర్ బస్సును ఆపేందుకు చెయ్యెత్తింది. అదే సమ యంలో బస్సు సికింద్రాబాద్ నుంచి ఎల్బీనగర్ వైపునకు వెళ్తోంది. విద్యానగర్ బస్టాఫ్ తర్వాత సిగ్నల్ ఫ్రీ లెఫ్ట్ వద్ద బస్సు తిరుగుతున్నప్పుడు సదరు మహిళ బస్సు ఆపేందుకు ప్రయత్నించింది. అయితే అది మూలమలుపు కావటం, రద్దీగా ఉన్న కారణంగా డ్రైవర్ అక్కడ బస్సు ఆపలేదు. దీంతో ఆగ్రహించిన ఆ వృద్ధురాలు తన వద్ద ఉన్న ఖాళీ బీరు సీసాను బస్సు పైకి విసిరింది. దీంతో బస్సు వెనుక అద్దం పగిలి పోయిం ది. గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును ఆపాగా,అదే బస్సులో విధులు నిర్వ హిస్తోన్న మహిళా కండక్టర్ స్వప్న కిందకు దిగి ఆమెను పారిపోకుండా గట్టిగా పట్టుకుంది. తప్పించుకోవడానికి ఆమె ప్రయత్నించినా సాధ్యపడ లేదు. దీంతో బేగం తన వద్ద ఉన్న సంచిలో పాము ఉందంటూ కండక్టర్‌ను బెదిరించింది. అయినా కండక్టర్ బెదరక పోవడంతో.. సంచిలో ఉన్న నాలుగు అడుగుల పొడవున్న పామును జెర్రిపోతు బయటికి తీసి కండక్టర్‌పైకి విసిరింది.అది స్వప్న ఒంటిమీద పడి నేలపైకి జారిపోయింది. సదరు మహిళ ఊహించని చర్యకు ప్రయాణికులు, స్థానికులు భయంతో పరుగులు తీశారు. నల్లకుంట పీఎస్‌లో ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని బేగంను అదు పులోకి తీసుకున్నారు. పాము కోసం వెతికినా దొరకలేదు. ఆమె మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు

# ప్రాణకోటికి మొక్కలే జీవనాధారం

**- డి ఆర్ డి ఓ కిషన్ - మొక్కల పెంపకం ప్రతి పౌరుని బాధ్యత.**
**- వృక్ష సంపద వెలకట్టలేని ఆస్తి - పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు ప్రజాప్రతినిధులు**



**తాండూర్** ప్రాణకోటికి మొక్కలే జీవనాధారం గనుక ప్రాణవాయువులనిచ్చే మొక్కలను పెంచుకుందామని డిఆర్డిఓ కిషన్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిఆర్డీఓ అనంతరం వారు మాట్లాడుతూ గతంలో పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవి, చల్లని నీడను ఇచ్చే చెట్లు ఇప్పుడు కనిపించటం లేదన్నారు. భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలి అంటే ఇప్పుడు నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అశోక చక్రవర్తి భవిష్యత్తు గురించి ఆలోచించి మొక్కలు నాటారన్నారు. అవే మొక్కలు రోడ్లకు ఇరువైపులా ఉన్నాయన్నారు. డిపార్టమెంట్ కాక ఇళ్ళలో కూడా మొక్కలు నాటే బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. గతంలో పందిర్లకు తీగలు మొక్కలు ఉండేవి?ఇప్పుడు చూద్దామన్న కనిపించటం లేదన్నారు.వాడ ఊరు బాగుండాలని లక్ష్యంతో అందరు మొక్కలు నాటాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు. ఊర్లలో కోతుల బెడద చాలా ఉందని తెలిపారు. అడవిలో దొరికే ఫలాలను కొతులకు అందేలా చూడాలని తెలిపారు.కాలుష్యం నివారణ చెయ్యాలన్న మొక్కలను పెంచటమే ఒకే ఒక్క మార్గమని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కను నాటాటమే లక్ష్యంగా భావించి మొక్కలు నాటి లక్ష్యన్ని చెరుకోవాలని తెలిపారు.మనిషి మనుగడ కలగాలి అంటే చెట్లను పెంచాలన్నారు. గతంలో పెద్దలు 100 సంవత్సరాలు బతికారు అంటే చెట్లే కారణం అన్నారు. ప్రతి నిత్యం మనిషి జీవితంలో చెట్లతో అవసరం ఉంటుందన్నారు. జ్ఞానం పెంపోదించుకోవాలన్న పచ్చని చెట్ల కిందకు వెళితే ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. చెట్లను నరకటం మహాపాపం అన్నారు. చెట్లను పెంచాలనే ఉద్దేశ్యంతో అవగాహన కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి ఐదు నుండి పది మొక్కలు పెంచితే వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. అంతకుముందు అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సుమారు 300 వరకు మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంపీవో అనిల్ కుమార్,ఆర్ఐ అంజన్ కుమార్, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ సుమన చైతన్య, ఏపీఎం పుమానాయక్, ఏపీవోనందకుమార్,పంచాయితీ కార్యదర్శి దివాకర్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్,మాజీ జెడ్పిటిసి సాలిగామబానయ్య,తాండూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ఈసా,మాజీ ఎంపీటీసీలు సిరంగి శంకర్,సూరంరవీందర్,మసాడి శ్రీదేవి,మాజీ కోఆప్షన్ రెహమత్ ఖాన్, తాండూర్ మండల్ ప్రజా ప్రతినిధులు గట్టు మురళీధర్,మహేందర్ రావు, దత్తాత్రేయ రావు,ఎల్క రామ చందర్,శంకర్ గౌడ్,మహమ్మద్ ఆబ్బాధ్,మాస వెంకట్ స్వామి,పేర్క రాజన్న,రమేష్ సాగర్,జావిద్,గౌస్,యువ నాయకులు చింటూ,అనిల్ కుమార్,నవీన్,ప్రవీణ్, విక్కీ,విష్ణు,శివకుమార్,పాఠశాల సిబ్బంది,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఏజెన్సీ స్థానిక ప్రజాప్రతినిధులకు

# జగన్ తాయిలం

## దక్షిణ భారత యాత్రకు పంపుతున్న వైనం



**అమరావతి** ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విజయం ఏమంత తేలిక కాదని వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్రెడ్డికి అర్థమైపోయింది.దాని పరిధిలోని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో. వైసీపీకి పూర్తి మెజారిటీ ఉన్నా.. పదికి పది స్థానాలను టీడీపీ కూటమి గెలుచుకోవడం మింగుడుపడడం లేదు. దీంతో ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటర్లుగా ఉన్న వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లను కాపాడుకునే ప్రయత్నాల్లో పడ్డారు. టీడీపీ కూటమికి వారెవరూ అందుబాటులో లేకుండా కుటుంబాలతోపాటు దక్షిణ భారత యాత్రకు పంపుతున్నారు.ఇప్పటికే అరకు, పాడేరు నియోజకవర్గాలకు చెందినవారిని బెంగళూరు తీసుకెళ్లినట్లు వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇక పెందుర్తి, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు తమ కుటుంబసభ్యులతో గురువారం తాడేపల్లి నివాసానికి తరలివచ్చారు. వారినుద్దేశించి జగన్ మాట్లాడుతూ. ప్రత్యర్థి పార్టీలు ఐదు లక్షలు ఇస్తాం. పది లక్షలు ఇస్తామని బేరసారాలు చేస్తాయని. వాటికి లొంగిపోయి అమ్ముడుపోవద్దని సూచించారు. 2014లో వైసీపీ నుంచి గెలిచి. టీడీపీలోకి వెళ్లిన 23 మంది ఎమ్మెల్యేలకు రూ.20 కోట్ల చొప్పున ఇస్తామని నమ్మించి.కేవలం అడ్వాన్సు ఇచ్చి వదిలేశారని చెప్పారు. ఇప్పుడు కూడా విశాఖ జిల్లా స్థానిక ప్రజాప్రతినిధులకు అడ్వాన్సులతోనే సరిపుచ్చుతారని హెచ్చరించారు. అప్పుడు టీడీపీలోకి వెళ్లినవారు మోసపోయామని తెలిసి వెనక్కి వస్తామంటే రాజకీయ విలువల కోసం తాను రావద్దన్నానంటూ బుధవారం అరకు, పాడేరు నియోజకవర్గాల ప్రతినిధులకు చెప్పిన మాటే చెప్పారు. నాడు టీడీపీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలకు రాజకీయ భవిష్యత్ లేకుండా పోయిందన్నారు. విశాఖ స్థానిక సంస్థల్లో టీడీపీ కూటమి కంటే వైసీపీకి సుమారు 400 స్థానాలు అధికంగా ఉన్నా. పలువురు ప్రజాప్రతినిధులు అధికార కూటమి వైపు చూస్తుండడంతో జగన్ ఆందోళన చెందుతున్నారు. ఓవైపు రాజకీయ విలువల గురించి మాట్లాడుతూ. వారిని పది రోజులపాటు యాత్రలకు పంపుతుండడం గమనార్హం. ఆ తర్వాత విశాఖలో క్యాంపు, నిర్వహించనున్నారు. ఈ నెల 30న పోలింగ్ జరుగనుంది.

## కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్, కోర్టు లైసెన్ ఆఫీసర్స్‌తో సమీక్షా సమావేశం





**రామగుండం** కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్షలు పడుటకు కృషి చేయాలని రామగుండము పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐజి, అన్నారు. రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిదిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో కమిషనరేట్ లో సిపి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. కోర్టు కానిస్టేబుల్ కోర్టు కేలండర్ తయారు చేసుకోవాలని, నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్, పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. కోర్ట్, వారెంట్స్ , సమన్స్, వర్టికల్స్ గురించి పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న కోర్ట్ కానిస్టేబుల్ అధికారులు తమ విధిలో భాగంగా ఎప్పటికప్పుడు ఎన్.బి.డబ్ల్యూ. నాన్ బేలబుల్ వారెంటులను, క్రమం తప్పకుండా అమలు పరిచి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, నేర రహిత సమాజముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు డ్యూటీ పోలీసు సిబ్బంది శ్రమించాలని, ఇందుకోసం ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ధ, బాధ్యత తీసుకోవాలని సూచించారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కోర్ట్ క్యాలెండర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని మరియు కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్, లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు. కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు. భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు. అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్,స్ఎపెషల్ఆ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు , ఎసిపి ప్రతాప్,సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి ,పెద్దపల్లి,మంచిర్యాల జోన్ ల కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## వైభవంగా గంగాలమ్మ జాతర

**పిఠాపురం** పిఠాపురం మండలం రాపర్తి గ్రామంలో గ్రామదేవతగా పూజలు అందుకుంటున్న శ్రీ గంగాలమ్మతల్లి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.ముందుగా గంగాలమ్మతల్లికి ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు.తప్పెటగుళ్ళు,కోలాటాలు,విచిత్ర వేషధారణలు తదితర కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ముప్పిడి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.,గత 30 సంవత్సరాలుగా ఈ గంగాలమ్మతల్లి జాతర మహోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని,జాతర మహోత్సవానికి సహకరించిన ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు..

## అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన టీడీపీ నేత వర్మ

**పిఠాపురం** చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను ఏర్పాటుచేసి పేదలందరికీ కడుపునింపితే తర్వాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు తొలగించివేసి పేదల కడుపు కొట్టాడని,అయినాసరే చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు నాలుగున్నరేళ్ళుగా పిఠాపురంలో వర్మాస్ కావ్య ఫౌండేషన్ ద్వారా తాను పేదల ఆకలి తీర్చానని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ పేర్కొన్నారు.
వాయిస్ ఓవర్:- పిఠాపురం కాయగూరల మార్కెట్ సెంటర్ వద్ద వర్మాస్ కావ్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ను టీడీపీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే వర్మ సందర్శించారు.పేదలకు మాజీ ఎమ్మెల్యే వర్మే స్వయంగా వడ్డించి,వారితోపాటు ఆయన కూడా భుజించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మీడియాతో మాట్లాడుతూ.,ఆగష్టు 15 నుంచి కూటమి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించనుందని,ఇకనుంచి పేదలంలరూ అన్నాక్యాంటీన్లలో వారి ఆకలిని తీర్చుకోవాలని విజ్ఞప్తిచేశారు.ఈ నాలుగున్నరేళ్ళూ అన్నా క్యాంటీన్ నిర్వహణకు సహకరించిన పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొండేపూడి ప్రకాశ్,పిల్లి చిన్నా,నామా దొరబాబు,స్వామిరెడ్డి అప్పలరాజు,సఖుమళ్ళ గంగాధర్,సోము సత్తిబాబు,సూరవరపు సుబ్బారావు,నల్లా శ్రీను,చవ్వాకుల రామచంద్రరావు,రావుల రమేశ్,నూతాటి ప్రకాశ్,శీరం భద్రరావు,ఆలం దొరబాబు తదితరులు పాల్గొన్నారు..

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ర్యాలీ

**- పాల్గొన్న ఎమ్మెల్యే**

**రాజమండ్రి** ప్రాచీనచరిత్రకు, సంస్కృతికీ, సంప్రదాయాలకు, నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచే జీవన శైలి ఆదివాసుల సొంతం.. ప్రకృతి మాత బిడ్డలైన గిరిపుత్రులకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ తూర్పు గోదావరి జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలలో భాగంగా రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ నుండి కంబాల చెరువు వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పాల్గోన్ఆరు.తరువాత ఆదివాసీ సాంప్రదాయ నృత్యం చేస్తున్న విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే నృత్యం చేసి అందరినీ ఆశ్చర్యపరిచి విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, సంబంధిత జిల్లా అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రమాదంలో బోటు మునక.. మత్స్యకారులు క్షేమం



**విశాఖపట్నం** విశాఖ సముద్ర తీరంలో ఓ ఫిషింగ్ బోట్ ముక్కలైంది. ఓ ఫిషింగ్ బోట్ అలలధాటికి కొట్టుకు పోయి రాళ్ళ మధ్య చిక్కుకుంది. మత్స్యకారులు దానిని తరలించేందుకు ప్రయత్నా లు చేస్తుండగానే.. అది పూర్తిగా సముద్రంలో మునిగిపోయింది. మత్స్యకారులు రోజూ వెళ్ళినట్టే ఉదయం బోట్ లో చేపల వేటకు వెళ్ళగా, ఇంజిన్ లో తలెత్తిన సాం కేతిక సమస్యలతో ఎటూ కదలక తీరానికి సమీపంలో నిలిచిపోయిం ది.
మరమ్మత్తుల కోసం ఇతర బోట్ల సహాయంతో దానిని ఒడ్డుకు చేర్చే ప్రయత్నంలో లంగరు తెగి, అలల ధాటికి కొట్టుకుపోయి రాళ్ళ మధ్య చిక్కుకుంది. రాళ్ళ తాకిడికి బోట్ ముక్కలయ్యి సముద్రంలో మునిగి పోయింది. ప్రమాద సమయంలో బోట్ లోని మత్స్యకారులంతా సుర క్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. విరిగిన బోట్ విలువ 20 లక్షలు ఉంటుందని, తమ ఉపాధి నాశనం అయిందని కన్నీళ్ళు పెట్టుకున్నారు

## టీడీపీ గేట్లు తెరిస్తే వైకాపా ఖాళీ

**విశాఖపట్నం** తెలుగుదేశం పార్టీ గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ అవుతుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో 10 స్థానాలు గెలిచిన నేప థ్యంలో ఆయన మీడియాతో మాట్లా డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ టీడీపీ దే విజయమని చెప్పారు. జగన్ను కలిసిన కార్పొరేటర్లు కూడా వాళ్ల పార్టీ అభ్యర్థులకు ఓటు వేయలేదని వ్యాఖ్యానించారు.జగన్ హయాంలో విశాఖలో భారీగా భూకుంభకోణాలు జరిగాయని, వాటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరిపిస్తామన్నారు. దోచు కున్న భూముల సర్వే నెంబర్లతో సహా పూర్తి నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని గంటా శ్రీనివాసరావు హెచ్చరించారు.

## వైకాపా ఎంపిటీసీలు టిడిపిలో చేరిక



**నందికొట్కూరు** నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామ ఎంపిటీసీ-1 బొల్లి సురేష్ బాబు, ఎంపిటీసీ అ-2 దాసరి నాగేశ్వరరావు మరియు ఆర్.గిడ్డయ్య (మాజీ విద్యా కమిటీ చైర్మన్) తదితరులు గ్రామ నాయకులు ఉదయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే జయసూర్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఖాజా బాషా, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ ప్రభుత్వంపై సోషల్ మీడియా ఎటాక్

## క్రమంగా పెరుగుతున్న వ్యతిరేక ప్రచారం

కేటీఆర్ తమ పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని అత్యంత పటిష్టంగా నిర్మించుకన్నారు. వ్యవస్థీకృతమైన సోషల్ మీడియా విభాగాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉంచుకున్నారు. పార్టీ కోసం విస్తృతంగా సోషల్ మీడియాలో పని చేసే వారు హైదరాబాద్ లో మాత్రమే కాదు ప్రపంచంలో అనేక దేశాల్లో ఉంటారు. వీరందర్నీ కోఆర్డినేట్ చేసే వ్యవస్థను కూడా పకడ్బందీగా నియమించుకున్నారు. అందుకే ఓ అంశాన్ని ట్రెండ్ చేయాలంటే బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇట్టే చేసేస్తుంది. సోషల్ మీడియా ప్రభావం తెలుసు కాబట్టి కేటీఆర్ ఓడపోయిన తర్వాత కూడా సోషల్ మీడియా బలహీనపడకుండా చూసుకుంటున్నారు. దానికి ఇప్పుడు ప్రతిఫలం కనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చికాకు పెట్టడంలో సోషల్ మీడియా విభాగమే కీలకంగా ఉంది. కేసులు అయినా ఎవరూ భయపడటం లేదు.

### నిజమా.. ఫేకా అన్నది కాదు వైరల్ చేయడమే టార్గెట్

రాజకీయాల్లో నిజమా ఫేకా అన్నదానికి ఇప్పుడు విలువలేదు. ఎంత మంది ప్రజల్ని నమ్మించగలమన్నదే కీలకం. ప్రభుత్వంపై అపోహలు వ్యతిరేకత పెంచగలిగితే ఎలాంటి అవకాశాన్ని అయినా వదలరు. గత ఐదు నెల కాలంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్ని ప్రచారాలు చేసిందో లెక్కే లేదు. కరెంట్ ఉండదన్న దగ్గర నుంచి ప్రతి సమస్యనూ భూతద్దంలో చూపించడం ప్రారంభించారు. చివరికి మంత్రులు కూడా స్పందించాల్సి వచ్చింది. అయితే బీఆర్ఎస్ సోషల్ మీడియాకు తమ సోషల్ మీడియా ద్వారా కౌంటర్ ఇచ్చే విషయంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో వెనుకబడిపోయింది. కౌంటర్లు ఇవ్వలేకపోతున్నామని అనిపించడంతో కొత్తగా టీముల్ని ఎంపిక చేసకోవాలని అనుకుంటున్నారు. సోషల్ మీడియా ప్రచారంలో ఇన్నోవేటివ్ ఆలోచనలతో ఉండే రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలును ఈ అంశంలో సంప్రదించారని ఆయన త్వరలోనే లీడ్ తీసుకుంటారని కాంగ్రెస్ సోషల్ మీడియా కష్టాలు తీరిపోతాయని అంటున్నారు. అయితే ఇప్పటికైతే బీఆర్ఎస్ సోషల్ మీడియా ఆరోపణలు చేయడం కాంగ్రెస్ వివరణ ఇచ్చుకోవడంతోనే సరిపోతోంది.

# 17 నెలల తర్వాత ఊరట

జాప్యం కావడం వల్లే బెయిల్ మంజూరు చేస్తున్నట్టు స్పష్టం చేసిన న్యాయస్థానం సాక్షులను ప్రభావితం చేయరాదని పేర్కొంది. మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై ఆగస్టు 6న విచారణ పూర్తిచేసిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌ల ధర్మాసనం తీర్పును రిజర్వులో పెట్టింది. శుక్రవారం ఉదయం తీర్పు వెలువరించిన ధర్మాసనం సిసోడియాను మళ్లీ ట్రయల్ కోర్టుకు పంపితే అది న్యాయాన్ని అపహాస్యం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించారు. సిసోడియా గత 17 నెలలుగా కస్టడీలో ఉన్నారని, ఇంకా విచారణ ప్రారంభం కాలేదని, దీంతో ఆయన సత్వర విచారణ హక్కును కోల్పోతున్నారని కోర్టు పేర్కొంది.సిసోడియాకు బెయిల్‌ను సీబీఐ, ఈడీలు వ్యతిరేకించాయి. జైలు నుంచి బయటకు వస్తే ఆయన సాక్షులను ప్రభావితం చేస్తారని వాదించాయి. కానీ, న్యాయస్థానం మాత్రం వారి వాదనలను తోసిపుచ్చింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో 2023 ఫిబ్రవరి 26న సిసోడియాను సీబీఐ అరెస్ట్ చేయగా మనీల్యాండరింగ్ ఆరోపణలతో అదే ఏడాది మార్చి 9న ఈడీ అదుపులోకి తీసుకుంది. అప్పటి నుంచి ఆయన తీహార్ జైల్లోనే ఉన్నారు. అయితే, విచారణ సమయంలో కేసు దర్యాప్తు ఎప్పటిలోగా పూర్తవుతుందని సీబీఐ, ఈడీలను న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ కేసుల్లో 493 మంది సాక్షులను విచారించారని, ఇంకా ఎన్నాళ్లు పడుతుందని నిలదీసింది. సీబీఐ, ఈడీ దాఖలు చేసిన ప్రతి కేసులో ఎనిమిది మంది కీలక సాక్షులు ఉన్నారని వాటి తరఫున హాజరైన న్యాయవాది నొక్కిచెప్పారు దర్యాప్తు సంస్థల వల్ల జాప్యం జరిగిందన్న సిసోడియా వాదనను ఆయన తోసిపుచ్చారు. సిసోడియా పిటిషన్లపై జులై 16 నాటి విచారణ సందర్భంగా ఈడీ, సీబీఐల ప్రతిస్పందనను సుప్రీంకోర్టు కోరింది. ఈ ఏడాది మే 21న ఆయనకు ఢిల్లీ హైకోర్టు బెయిల్ నిరాకరించడాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అంతకు ముందు ఏప్రిల్ 30 ట్రయల్ కోర్టులో చుక్కెదురు కావడంతో హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ వ్యతిరేకంగా తీర్పు రావడంతో అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లారు. సిసోడియాకు బెయిల్ రావడంతో ఆప్ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

# వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో కలకలం

అందించారు సెక్యూరిటీ సిబ్బంది. మృత శిశువు ఆడన, మగన అనేది తెలియలేదు. కుక్కలు సగం వాడిని తినివేయడంతో గుర్తుపట్టడం కష్టంగా ఉంది. అసలు ఈ ఘటన ఎంజీఎం పిల్లల వార్డులో జరిగిందా లేక బయట నుంచి ఈ శిశువును తీసుకువచ్చాయా అనే కోణంలో ఎంజీఎం అధికారులు, పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నారు. ఆస్పత్రి బయటనుండి శిశువును కుక్కలు పట్టుకొచ్చినట్లు చెబుతున్నారు. అయితే ఎంజీఎంలోని పిల్లల వార్డులోకి కుక్కలు వెళ్లి పరిస్థితి లేదని ఆస్పత్రి అధికారుల వాదన. కుక్కలు మృత శిశువును పట్టుకొచ్చాయా లేక ఎవరైనా శిశువును పదీసివేళ్లరా అనే కోణంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, ఎంజీఎం అధికారులు విచారణ జరుపుతున్నారు. మృత శిశువును ఎంజీఎం మార్చూరులో భద్రపరిచారు.

# కవితకు వచ్చే వారం బెయిల్

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితను మార్చి పదిహేనో తేదీన ఈడీ అధికారులు హైదరాబాద్‌లో అరెస్టు చేసి ఢిల్లీకి తీసుకెళ్లారు. అప్పట్నుంచి ఆమె జైల్లోనే ఉన్నారు. బెయిల్ కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలితం ఇవ్వడం లేదు. రెండు రోజుల కిందట చార్జిషీట్‌లో తప్పులు ఉన్నందున తనకు డీఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని వేసిన పిటిషన్ ను కూడా ఉపసంహరించుకున్నారు. రెగ్యులర్ బెయిల్ పిటిషన్లపై విచారణ జరగాల్సి ఉంది. కేటీఆర్, హరీష్ రావు గత ఐదు రోజులుగా ఢిల్లీలోనే మకాం వేసి.. న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపి వచ్చారు.

### శుక్రవారమే సిసోడియాకు బెయిల్ మంజూరు

పదిహేడు నెలలుగా జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియాకు శుక్రవారమే సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. సీబీఐ దర్యాప్తు పూర్తయిందని చార్జిషీట్లు దాఖలు చేసినందున ఇక బెయిల్ కోసం నిందితులు దరఖాస్తులు చేసుకుంటే సానుకూల ఫలితం వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో సిసోడియాకు బెయిల్ రావడంతో. ఇతర నిందితుల్లోనూ ఆశలు చిగురించాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కూడా ఇంకా జైల్లోనే ఉన్నారు. ఆయనకు ఈడీ కేసులో బెయిల్ వచ్చింది కానీ కానీ సీబీఐ కేసులో ఇంకా బెయిల్ రావాల్సి ఉంది.

### మెడికల్ గ్రౌండ్స్ మీద కవితకు బెయిల్ వస్తుందా.?

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సీబీఐతో పాటు ఈడీ కూడా కేసులు నమోదు చేయడంతో అరెస్టయిన వారికి బెయిల్ రావడంలో చాలా ఆలస్యం జరుగుతోంది. అప్రూవర్లుగా మారిన వారికి మాత్రమే ఇప్పటి వరకూ బెయిల్స్ వచ్చాయి. ఇప్పుడు నిందితులకు బెయిల్స్ వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. కవితకు మెడికల్ గ్రౌండ్స్ మీద అయినా బెయిల్ వస్తుందని కేటీఆర్ గట్టి నమ్మకంతో ఉన్నారని అనుకోవచ్చు.

# పంచాయతీలకు పవన్ గుడ్ న్యూస్

పంచాయతీల్లో స్వాతంత్ర వేడుకల నిర్వహణకు ఇస్తున్న రూ.250 స్థానంలో ఏకంగా రూ.25 వేలు ఇవ్వాలని పవన్ నిర్ణయించారు. ఈ నిధులతో ఈసారి ప్రతీ గ్రామంలోనూ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. అలాగే రిపబ్లిక్ డే సంబరాల నిర్వహణకూ ఇదే విధంగా నిధులు ఇవ్వనున్నట్లు ముందుగానే ప్రకటించారు. ఈ నిధులతో పాఠశాలల్లో క్విజ్, డిబేట్, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని సూచించారు. విద్యార్ధులకు క్రీడా పోటీలు పెట్టి బహుమతులు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే ఆగస్టు 15న స్వాతంత్ర సమరయోధుల్ని, రక్షణ రంగంలో పనిచేసిన వారిని, పారిశుద్ధ్య కార్మికుల్ని పిలిపించి సత్కరించాలని ఆదేశించారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జేపీసీ ఏర్పాటు

వెల్లడించారు. ఈ కమిటీలో మొత్తం 21 మంది సభ్యులుంటారని స్పష్టం చేశారు. వాళ్ల పేర్లనూ వెల్లడించారు. అధికార పక్షంలోని నేతలతో పాటు ప్రతిపక్షంలోనూ నాయకులనూ ఇందులో సభ్యులుగా చేర్చింది ప్రభుత్వం. ఈ 21 మంది సభ్యుల్లో తేజస్వీ యాదవ్, అసదుద్దీన్ ఒవైసీతో పాటు డీకే అరుణకు కూడా చోటు దక్కింది. ఈ జాబితాలో లావు కృష్ణదేవరాయలు ఉన్నారు. ఈ కమిటీ బిల్లుని పూర్తి స్థాయిలో సమీక్షించనుంది. రాజ్యసభ నుంచి మరో 10 మంది సభ్యులను చేర్చేందుకు పేర్లు ప్రతిపాదించాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కోరారు.ఈ బిల్లుపై ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ఉండేందుకు ఇలా జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసింది కేంద్రం. ఇందులో ప్రతిపక్ష ఎంపీలకూ చోటు ఇచ్చింది. బీజేపీ మిత్రపక్షాలు పూర్తిస్థాయిలో ఈ బిల్లుకి మద్దతు ఇచ్చాయి. ప్రతిపక్షాలు మాత్రం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే కాంగ్రెస్ తప్పుల్ని సరి చేస్తున్నామని తేల్చి చెబుతోంది కేంద్రం. వక్ఫ్ బోర్డుల ఆధిపత్యం విషయంలో కాంగ్రెస్ చాలా ఉదాసీనంగా వ్యవహరించిందని స్పష్టం చేసింది. పైగా ఈ ప్రతిపాదనలన్నీ ఒకప్పుడు కాంగ్రెస్ చేసినవేనని, ఇప్పుడు తాము అమల్లోకి తీసుకొస్తున్నామని కిరణ్ రిజిజు వెల్లడించారు. కేవలం ఆ మాఫియాని కంట్రోల్ చేయడం తప్ప మరే ఉద్దేశమూ లేదని అన్నారు. వక్ఫ్ బోర్డుల పరిధిలో లక్షల ఎకరాలున్నాయి. వీటన్నింటిపైనా నిఘా పెట్టే అధికారం లభించేలా సవరణలు చేసింది కేంద్రం. వివాదాస్పద భూములను పరిశీలించడంతో పాటు వాటి పరిష్కార బాధ్యతల్ని కలెక్టర్లకే అప్పగించనుంది. అవి ప్రభుత్వ భూములా, లేదా వక్ఫ్ ఆస్తులా అన్నది కలెక్టర్లే తేల్చేస్తారు. ఇక ప్రత్యేకంగా సెంట్రల్ కౌన్సిల్‌నీ ఏర్పాటు చేయనుంది ప్రభుత్వం. ఈ కౌన్సిల్‌లో ముస్లిం మహిళలకూ చోటు దక్కనుంది. ముస్లిమేతరులనూ సభ్యులుగా చేర్చనుంది. దీనిపైనా ప్రతిపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి.

# రాష్ట్రానికి లక్ష్య నినాదం

నెట్ జీరో లాంటి ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రం భవిష్యత్ పూర్తిగా మారనుందన్న ఆయన అందుకే దీన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా నామకరణం చేశామన్నారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్ టేబుల్ యూనికార్న్ సీఈవోలతో భేటీకి సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. మెట్రోసిటీగా ఎదిగిన హైదరాబాద్ ను మరింత విస్తరిస్తున్నామని కొత్తగా మరో మహానగరమే నిర్మిస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి పెట్టుబడులు పెట్టేందుకు తరలిరావాని కోరారు.

### అమెరికా తరహాలో కొత్త నినాదం

అమెరికాలో ఏ నగరానికి ఆనగరం ప్రత్యేకమేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో వివిధ రాష్ట్రాలు వెళ్లినప్పుడు ప్రతి రాష్ట్రానికి దాని గుర్తింపు తెలియజేసేలా ఓ సరికొత్త ట్యాగ్‌లైన్ ఉండడాన్ని సీఎం రేవంత్ గమనించారు. అవుటాఫ్ మెనీ వన్ అనేది న్యూయార్క్ నినాదం కాగా టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారని తెలుసుకున్నారు. అలాగే కాలిఫోర్నియాకు యురేకా అనే ట్యాగ్‌లైన్ ఉండడాన్ని గమనించారు. ఇదంతా ఎందుకు అని అక్కడి వారిని సంప్రదించగా ఇదే తమ బ్రాండ్ నినాదమని చెప్పారు. ప్రజలకు బాగా గుర్తుండిపోవాలన్నా నిత్యం తమలో స్ఫూర్తి నింపేలా ఆయా రాష్ట్రాలకు ట్యాగ్‌లైన్లు పెట్టుకుంటారని తెలిసింది. అక్కడి ప్రజలకు ఎక్కువ ఆ రాష్ట్రం పేరు కన్నా ట్యాగ్‌లైన్లే గుర్తుంటాయని చెప్పారు. దీంతో అప్పటికప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఓ నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలోని రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణకు ఓ ట్యాగ్‌ల్యాన్ పెట్టారు. తెలంగాణ ది ఫ్యూచర్ స్టేట్ అంటూ నామకరణం చేశారు.ఇకపై రాష్ట్రాన్ని అందరూ ఇలాగే పిలవాలని పిలుపునిచ్చారు. ఫ్యూచర్ స్టేట్‌లో పెట్టుబడులు పెడితే మీ ఫ్యూచర్‌కు ఢోకా ఉండదని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రానున్నది అంతా ఏఐ టెక్నాలజీ కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఆ తరహా పరిశ్రమలను హైదరాబాద్ తీసుకొచ్చేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తోంది. ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ స్వర్గధామమని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం సైతం పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను అనుసరిస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు హైదరాబాద్ వచ్చి అక్కడి పరిస్థితులను చూసి పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి శీధర్‌బాబు హామీ ఇచ్చారు. తప్పకుండా రాష్ట్రానికి రావాలని కోరారు.

# ఈ హత్యల్లో చంద్రబాబు, లోకేష్‌ను ముద్దాయిలుగా చేర్చాలి

జగన్ అక్కడే సుబ్బారాయుడు కుటుంబ సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెండు నెలలుగా అరాచక పాలన, రావణకాష్టంలా హింసాకాండ కొనసాగుతోందని హత్యలు, హత్యాయత్నాలు, దాడులు దారుణంగా కొనసాగుతున్నాయని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ వెల్లడించారు. హత్య కేసుల్లో హంతకులను మాత్రమే కాకుండా, అది చేయించిన వారినీ ముద్దాయిలుగా చేర్చి, జైలుకు పంపిస్తేనే పరిస్థితి మారుతుందని ఆయన తేల్చి చెప్పారు. ఇంకా వాటికి మద్దతు ఇస్తున్న నారాలోకేష్, చంద్రబాబును కూడా ముద్దాయిలుగా చేరిస్తే తప్ప, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బతకదని స్పష్టం చేశారు.

**రెండు నెలలుగా మారణహోమం** రాష్ట్రంలో గత రెండు నెలలుగా పాలన ఎలా ఉందంటే ప్రజలకు మంచి చేయాలని, ఎన్నికల వేళ ఇచ్చిన మేనిఫెస్టోలో ఇచ్చిన మాట నెరవేర్చాలని, ప్రజలకు మంచి చేస్తూ, అలా ప్రజల మనసులో స్థానం కల్పించుకోవాలన్న ఆలోచన లేని ప్రభుత్వం కనిపిస్తోంది. రెండు నెలలుగా అరాచకం కొనసాగుతోంది. మారణహోమం సృష్టిస్తున్నారు. చంద్రబాబు ఎన్నికల వేళ ఎన్నో మాటలు చెప్పారు. ప్రజలకు మోసం చేస్తూ, ఓట్లు వేయించుకున్నారు. ఇప్పుడు ఆ ప్రజలంతా ప్రశ్నిస్తారన్న భయంతో, వారు ప్రశ్నించకూడదన్న ఆలోచనతో ఒక భయానక వాతావరణాన్ని రాష్ట్రవ్యాప్తంగా సృష్టిస్తున్నారు.

**రెడ్‌బుక్ పాలన** అందరినీ మోసం చేసిన చంద్రబాబు, దాన్ని ఏ ఒక్కరూ ప్రశ్నించకూడదని చెప్పి, రాష్ట్ర వ్యాప్తంగా రెడ్‌బుక్ పాలన సాగిస్తున్నారు. చంద్రబాబు, ఆయన కొడుకు రాష్ట్రంలో రెడ్‌బుక్ తెరిచి, కక్ష సాధింపు చర్యలు వాళ్లు చేస్తుంటే నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు, మండల స్థాయిలో మండల నాయకులు, గ్రామస్థాయిలో గ్రామ నాయకులు ఎవరికి వారు, రెడ్‌బుక్ తెరిచి ఊళ్లలో ఆధిపత్యం కోసం ఏ రకంగా వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారో చూస్తున్నాం.

**హైకోర్టును ఆశ్రయిస్తాం** ఈ కేసులో నిందితుడు శ్రీనివాస్‌రెడ్డి, కాల్ రికార్డ్ చూస్తే హత్యకు ముందు, ఆ తర్వాత ఎవరెవరికి ఫోన్ చేశాడో చూసి, వారిని బొక్కలో పెడితే, అన్నీ చక్కబడతాయి కదా?. కానీ ఎందుకు పెట్టలేకపోతున్నారు? కేసులు వారి దాకా ఎందుకు పోనివ్వడం లేదు? రాష్ట్రంలో అంతటా ఇదే పరిస్థితి. వినుకొండలోనూ జరిగింది. ఈ ఘటనను కచ్చితంగా హైకోర్టులో వేస్తాం. అవసరమైతే సుప్రీంకోర్టు తలుపు కూడా తడతాం. గ్రామంలో ఏజెంట్లుగా కూర్చున్న వారందరికీ పోలీసులతో భద్రత కల్పించడం కోసం కోర్టుల ద్వారా ప్రయత్నిస్తాం. ఉత్తర్వులు వచ్చేలా చూస్తాం" అని వైఎస్ జగన్ అన్నారు.

# ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై కీలక అప్‌డేట్

చంద్రబాబు సమీక్షిస్తారని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీ అమలుపైనా చంద్రబాబు చర్చిస్తారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం త్వరలోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆర్టీసీ, రవాణాశాఖలపై సమీక్షించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. ఈ విషయాన్ని అధికారులతో పంచుకున్నారు. అయితే ఆగస్ట్ 15 నుంచి ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు చేస్తారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. దీనికి ముందు సీఎం రివ్యూ జరగనుండటంతో అదే రోజు నుంచి పథకం అమలుచేస్తారా అనే ఆసక్తి నెలకొంది.మరోవైపు.. రవాణాశాఖపై నిర్వహించిన సమీక్షలో కొంతమంది అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూ.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారంటూ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. అలాగే చౌకబియ్యం అక్రమ రవాణా చేస్తుంటే ఆర్టీఏ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.ఇక అక్రమంగా ఇసుక, మైన్స్ రవాణా చేస్తున్న వాహనాలపై కేసులు నమోదు చేయకపోవడం పైనా మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే ఒకే నంబరుతో అనేక వాహనాలు తిరుగుతున్నాయన్న మంత్రి.. అలాంటి వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేలా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపైనా మంత్రి అధికారులతో చర్చించారు. ఆర్టీసీ ఉద్యోగులకు గత ప్రభుత్వం చెల్లించని బకాయిల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ సంస్థలో సిబ్బంది కొరత గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే విధినిర్వహణలో సిబ్బంది చనిపోతే వారి కుటుంబసభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే కారుణ్య నియామకాలలో జాప్యం జరగకుండా చూడాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# హైదరాబాద్‌లో ఇంటింటా జీఐఎస్ సర్వే

జవాబుదారీతనం పెంచేందుకు ఈ సర్వే ఉపయోపడుతుందని అన్నారు. సర్వే చేస్తున్నారని తెలిసి ప్రజల్లో ఉన్న భయాందోళనలు తొలగించేందుకు ఆమె మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సర్వే అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, యుటిలిటీస్ జియో ఫెన్సింగ్ అవుతాయన్నారు. సర్వే కోసం ఇంటికి వచ్చే సిబ్బంది వ్యక్తిగత సమాచారం అడగబోరని అన్నారు ఆమ్రపాలి. ఆధార్, పాన్ కార్డ్ వివరాలు తెలుసుకోరని పేర్కొన్నారు. విద్యుత్, నల్లా బిల్లులు ఇవ్వాల వద్దా అనేది ఎవరి వ్యక్తిగత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే చాలా రాష్ట్రాలు, నగరాల్లో ఈ సర్వే చేపట్టారని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో విజయవంతంగా పూర్తి అయిందన్నారు. జీఐఎస్ సర్వే ఇప్పటి వరకు హైదరాబాద్‌లో జరగలేదని అలా జరిగితే స్టార్టప్ కంపెనీలు వచ్చేందుకు ఆస్కారం ఉంటుందన్నారు ఆమ్రపాలి. శాటిలైట్, డ్రోన్, ఇంటింటి పర్యటనతో తీసుకున్న వివరాల ఆధారంగా జరిగే మ్యాపింగ్‌తో జరిగే ప్రయోజనాలు భవిష్యత్‌లో ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. కబ్జా అనే మాట లేకుండా చేయొచ్చని తెలిపారు.

జీఐఎస్ సర్వేతో ఇంటింటికీ ఓ డిజిటల్ అడ్రెస్ ఐడీ ఇస్తారని దాని ఆధారంగానే ఇకపై సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ ఐడీని ప్రతి ఇంటికి అతికిస్తారని తెలిపారు. సర్టిఫికేట్లు ఇతర డాక్యుమెంట్లు ఈ ఐడీ ఆధారంగానే నేరుగా ఇంటికి వచ్చే వెసులుబాటు ఉందన్నారు. అత్యవసర సేవలు కూడా వేగంగా అందుకోవచ్చని తెలిపారు.

ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల్లో జరిగే అలసత్వాన్ని కట్టడి చేయొచ్చన్నారు. చెత్త సేకరించే వాళు తమ ఇంటికే కొన్ని సార్లు రావడం లేదని దాని వల్ల ఇబ్బంది పడుతున్నామని అన్నారు ఆమ్రపాలి. ఇక ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు కూడా ఉన్నాయని ఇకపై చెత్త సేకరించిన ఇంటి నెంబర్ ఫోన్లో అప్‌లోడ్ చేస్తే ఆ ఇంటి నుంచి చెత్త తీసుకున్నట్టు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ అవుతుందని తెలిపారు. అలా హైదరాబాద్‌లో ఎన్ని ఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్నారు. ఎంత సిబ్బంది కావాల్సి ఉంటుందనే తెలుస్తుందన్నారు. ఈ సర్వేపై ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదని కేవలం భవనాల వివరాలు, పీటీఐఎన్ వివరాలు మాత్రమే తెలుసుకుంటారని పేర్కొన్నారు. అంతుకు మించిన వివరాలు అడగబోరని అన్నారు. ప్రజలు చెప్పే వివరాలు జీహెచ్ఎంసీకి మాత్రమే తెలుస్తాయని వేరే వ్యక్తులకు తెలిసే ఛాన్స్ లేదన్నారు. గోప్యత పాటిస్తామని వివరించారు. పొరపాటున తప్పుడు సమాచారం ఇచ్చినా తర్వాత సరిచేసుకునే వీలు కూడా ఇస్తామన్నారు. ఓనర్‌షిప్ వివరాలు పట్టించుకోబోమని తెలిపారు.

సర్వే చేసే సిబ్బంది ఆ ప్రాంతంలో ఉన్న భవనాలు సొంత భవనాలా, ప్రభుత్వ భవనాలా, వాణిజ్య భవనాలా, అపార్టమెంటా, గ్రూప్ హౌసింగ్, లేకా ప్రార్థనా మందిరమా, ఖాళీ స్థలాలు ఎవరిది అనేది తెలుసుకోనున్నారు. ఈ సర్వే కాస్ట్ రూ. 22 కోట్లుగా చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు 158 కిలోమీటర్ల మేర డ్రోన్ సర్వే పూర్తైనట్టు తెలిపారు. 1,14,020 ఇళ్ల డిజిటలైజేషన్ జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం హైదర్ నగర్, మియాపూర్, చందానగర్, కేపీహెచ్ బీకాలనీ, ఉప్పల్, హయత్‌నగర్‌లో సర్వే నడుస్తోందన్నారు.

# మాజీ మేయర్ జక్కాకు జట్కా

**- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ మేయర్ గా అమర్ సింగ్ కు పట్టం కట్టిన కార్పొరేటర్లు**

**- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ మేయర్ గా అమర్ సింగ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కార్పొరేటర్లు**

**- ఎర్రజెండా ముసుగులో అడ్డదారిలో వచ్చి మేయర్ అయిన జక్కా, కాసులకు కక్కుర్తి పడితే తప్పని తిప్పలు.?**



మేడిపల్లి (ప్రశ్న న్యూస్) గులాబీ జెండా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గత ఐదేళ్ల క్రితం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎర్ర జెండా పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు కావడం ఆయన 1వ వార్డు నుంచి ఎన్నిక కావడం.. కేటీఆర్ వద్ద పిఆర్ఓ గా పనిచేసే వ్యక్తి అత్యంత సన్నిహితుడు కావడం..జక్కా వెంకట్ రెడ్డికి చుట్టం కావడం.. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.. తన గురువు అంటూ మొదటగా ఆయన కనుసన్నలతో మెలగడం..మాజీ మంత్రి మల్లారెడ్డికి జోల పాట పాడడంతో పీర్జాదిగూడ మేయరుగా జక్కా వెంకటరెడ్డికి పదవిని కట్టబెట్టిన విషయం విదితమే. ఈ "లీడర్ ఎర్రజెండా" సిద్ధాంతాలను గాలికి వదిలి.. వక్ర సంపాదననే తన ధ్యేయంగా పెట్టుకొని.. మంత్రి మల్లన్నను కూడా గుప్పిట్లో పెట్టుకుని..( నికింత నాకింత అనే ఒప్పందంతో ) గత నాలుగున్నర సంవత్సరాలుగా మేయరుగా కొనసాగుతూ.. కార్పొరేటర్లను అందర్నీ తన గుప్పిట్లో పెట్టుకుని.. "మీడియాలో ఆరు గ్రూపులను ఏబిసిడిలుగా.. తయారు చేసుకుని.." వారికి ఎర వేస్తూ..ఆడిందే ఆటగా..పాడిందే పాటగా.. ఏకపక్ష నిర్ణయాలతో.. ఒంటెద్దు పోకడలతో కఠిన నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేస్తూ.. పార్కులు, ప్రభుత్వ స్థలాలు.. స్మశాన వాటికలు కబ్జా..చేసుకుని ఇతరులకు విక్రయించి కోట్ల రూపాయలు దండుకున్నారనే ఆరోపణలు కోకొల్లలు. ఇందులో కొంతమంది కార్పొరేటర్లను, కొంతమంది మీడియా మిత్రులను మచ్చిక చేసుకుని అనా.పైసా..ఆశ చూపి..90శాతం..అమాంతంగా ఆరాగించే వారని, మరి కొంతమంది కార్పొరేటర్లు ఇదేందని అడిగితే తాను చెప్పింది వేదం అని, హుకుం జారీ చేసే వారని పలు ఆరోపణలు వెల్లువెత్తాయి..ఇంకేముంది ఇటీవల బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడం.. మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పనితీరులో మార్పు రాకపోవడంతో కార్పొరేటర్ల అంతా ఏకమై కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో 21 మంది కార్పొరేటర్లు మిలాకత్ కావడంతో ఆయన రాజకీయ అనుభవంతో తన మేధస్సుకు పదును పెట్టి గత 20 రోజులుగా కార్పొరేటర్ల క్యాంపు ఏర్పాటు చేసుకుని దూర ప్రాంతాలకు వెళ్లి కార్పొరేటర్లను అందరిని కాంగ్రెస్ పార్టీ వైపు తిప్పుకొని మేయర్ జక్కా వెంకట్రెడ్డిపై అవిశ్వాసం శుక్రవారం కార్పొరేటర్లు ఏర్పాటు చేసి 12వ డివిజన్ కార్పొరేటర్ అమర్ సింగ్ ను మేయర్ గా ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. గత 9 నెలలుగా మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని దీర్ఘాలోచనలో ఉన్న కార్పొరేటర్లు 26 మంది లో 21 మంది కార్పొరేటర్లు అమర్ సింగ్ కు చేతులెత్తడంతో..మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మేయర్ పదవికి పదవీచ్యుతుడు కావడంతో అమర్ సింగ్ ను పీర్జాదిగూడ మేయర్ గా కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి ప్రకటించారు. ఏది ఏమైనా సరే నమ్మిన వారిని వమ్ము చేస్తే ఇలానే ఉంటుందనడానికి ఇదో ఉదాహరణ..గంగమ్మ.. గంగమ్మ..ఒడ్డుదాటివ్వమని ఒడ్డు దాటాక.. నీవెంత గంగమ్మ అన్నట్లుగా..? మంత్రి మల్లన్నను దగ్గర పెట్టుకుని..ఆయన నమ్ముకున్న గురువు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని లేనిపోని ఆరోపణలతో విమర్శించడంతోనే... జక్కా నేడు పదవీచ్యుతుడి కావడానికి ఇదొక కారణమని చెప్పవచ్చును..గురువును మించిన శిష్యుడు కావచ్చు.. కానీ.. గురువును బదనాం చేస్తూ.. అన్నీ తానే అంటూ శిష్యుడు అయితే ఎలా ఉంటుందంటే..ఇలానే ఉంటుందేమోనని ప్రజలు అనుకుంటున్న మాటలివి. కాగా మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ లు చక్రం తిప్పుతూ బిఆర్ఎస్ పార్టీలో ఉన్న కార్పొరేటర్ లను తమ వైపు తిప్పుకోవటంలో సఫలీకృతులయ్యారు. డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ తో సహా 20 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరి మేయర్ పై వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం పెట్టారు. దీనితో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి పంతం నెగ్గినట్లుగా ప్రజలు భావిస్తున్నారు. అవిశ్వాస తీర్మానం నెగ్గగానే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి జై కాంగ్రెస్.. జై రేవంత్ రెడ్డి.. జై సుధీర్ రెడ్డి.. అంటూ నినాదాలు చేశారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా నూతనంగా ఎన్నికైన అమర్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో.. జిల్లా మంత్రి వర్యులు సూచనలతో.. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కోఆప్షన్‌టంబర్ల సహకారంతో కార్పొరేషన్ కు మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కు చీకటి రోజులు పోయాయని,ఈ 5 నెలలు కష్టపడి పనిచేసి, పీర్జాదిగూడ నగరాన్ని ఒక రోల్ మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పీర్జాదిగూడ కమాన్ రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని, ఎస్ ఎన్ డి పి ప్రాజెక్ట్ పనులు ముందుకెళ్లే విధంగా చర్చలు జరుపుతామని అన్నారు.



అదేవిధంగా మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రతి డివిజన్ లో పాదయాత్ర చేసి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సహకరించిన కార్పొరేటర్ లందరికీ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పీర్జాదిగూడ నగర ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు బొడిగె స్వాతికృష్ణ గౌడ్, భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, మాడుగుల చంద్రకళ చంద్రారెడ్డి, పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి, తూముకుంట్ల ప్రసన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి, కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్, కొడె పోచయ్య, బండి రమ్య సతీష్ గౌడ్, కె. సుభాష్ నాయక్, బండారి మంజుల రవీందర్, బచ్చరాజు, యాసారం మహేశ్వరి మహేష్, వీరమల్ల సుమలత, పాశం శశిరేఖ బుచ్చి యాదవ్, అలువాల సరిత దేవేందర్ గౌడ్, పిట్టల మల్లేష్, మద్ది యుగేందర్ రెడ్డి, ఎంపల్ల అనంతరెడ్డి, బి. శారద, కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, చెరుకు వరలక్ష్మి పెంటయ్య, ఇర్ఫాన్ ఖాన్, దర్గా దయాకర్ రెడ్డి, దేశగోని శ్రీనివాస్ గౌడ్, పాశం రాజు యాదవ్, సునీల్, ప్రశాంత్, అశోక్ రెడ్డి, కె.వి గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,యువ నాయకులు చిలుముల అజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కొసమెరుపు....పార్టీలు అధికారాలు కోల్పోతే ప్రతి రాజకీయ నాయకుడికి ఇలాంటి అవిశ్వాసాలు తప్పవేమోనని ప్రజలనుకుంటున్న మాటలివి.

# ఎన్టీఆర్.ప్రశాంత్ నీల్ కాంబినేషన్

## పూజా కార్యక్రమలతో ప్రారంభం




జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో 'ఎన్టీఆర్31' శుక్రవారం పూజా కార్యక్రమాలతో మొదలైంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ఇరు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'కేజీఎఫ్', 'సలార్' సినిమాలతో సక్సెస్ రేస్‌లో ఉన్న ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌తో సినిమాను ప్రకటించి చాలాకాలమైంది. తారక్ ఆర్ఆర్ఆర్, తదుపరి దేవర చిత్రాలతో బిజీగా ఉండటం, నీల్ సలార్ షూటింగ్‌తో బిజీగా ఉండటంతో సినిమా ప్రారంభం డిలే అయింది. వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా కోసం అభిమానులు ఎంతో ఆతురతగా ఎదురు చూస్తున్నారు. 2026 జనవరి 9 ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని చిత్ర బృందం తెలిపింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ మాట్లాడుతూ 'ఈ చిత్రాన్ని అందరూ ఓ యాక్షన్ సినిమాలా భావిస్తారని నేను ముందే ఊహించాను. కానీ నేను నా జానర్‌లోకి వెళ్లాలనుకోవట్లేదు. నిజానికిది భిన్నమైన భావోద్వేగాలతో వైవిధ్యభరితంగా ఉండే చిత్రంగా ఉంటుంది. నాకిది చాలా కొత్త కథ' అని అన్నారు. 'ఎన్టీఆర్31' వర్కింగ్ టైటిల్‌తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పేరు ఖరారు చేసినట్లు వార్తలు వినిపించాయి. అయితే టైటిల్ ఏంటనేది ఇంకా వెల్లడించలేదు. ఈ చిత్రాన్ని కూడా ప్రశాంత రెండు భాగాలుగా తెరకెక్కిస్తారని టాక్ నడుస్తోంది.

# తల్లి మనసుతో నిర్మాతగా ముత్యాల తనయుడు




గతంలో 50కి పైగా సినిమాలను తీసిన ప్రముఖ తెలుగు దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీరంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రం తల్లి మనసు.. కమల్ కామరాజు, రచిత మహాలక్ష్మి, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్నీ చిత్రాన్ని ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కిస్తుండగా దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని అన్నపూర్ణా స్టూడియోలో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత పోకూరి బాబురావు క్లాప్ నివ్వగా, ఏషియన్ గ్రూప్ ఎం.డి. భరత్ నారంగ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం, దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు తదితరులు పూజా కార్యక్రమాలలో పాల్గొని, చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, 'టైటిల్ ను చూస్తేనే ఇది ఎంత మంచి సబ్జెక్టు అన్నది అర్థమవుతుంది. మా అబ్బాయి అభిరుచే ఈ బ్యానర్ స్థాపనకు కారణమయ్యింది. తల్లి పాత్ర కోసం ఎంతోమందిని ప్రయత్నించాం. ఎట్టకేలకు పాత్రలో ఒదిగిపోయే మంచి ఆర్టిస్టు రచిత దొరికారు. నా దగ్గర ఎంతో మంది సహాయ, కో- డైరెక్టర్లుగా పనిచేశారు. వి.శ్రీనివాస్ (సిప్పీ)లో అద్భుతమైన టాలెంట్ చూసి, ఆయనకు అవకాశం కల్పించాం' అని అన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ, 'పూర్వాశ్రమంలో దర్శకత్వ శాఖలో పవన్ కల్యాణ్ గారి సినిమాలతో పాటు ముత్యాల సుబ్బయ్య, ఎస్.జె.సూర్య, త్రివిక్రమ్ గార్ల వంటి పలువురు ప్రముఖ దర్శకుల వద్ద పనిచేశాను. ఓ మధ్య తరగతి తల్లి చుట్టూ తిరిగే చక్కటి కుటుంబ కథా చిత్రమిది. ఆమె మనోవేదన, సంఘర్షణను ఇందులో ఆవిష్కరిస్తున్నాం' అని చెప్పారు. చిత్ర నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ,'ఒక మంచి సినిమా తీయాలన్న సంకల్పమే ఈ సినిమాకు కారణం. నాన్న పేరు నిలబెట్టేలా ఈ సినిమా ఉంటుంది. ప్రారంభం రోజు నుంచి యాభై రోజుల పాటు నిర్విరామంగా జరిగే షెడ్యూల్ తో షూటింగ్ పార్ట్ పూర్తి చేస్తాం. నవంబర్ లేదా డిసెంబర్ లో ఈ సినిమాను విడుదల చేస్తాం' అని చెప్పారు.



# మొహమంతా రక్తంతో నటి అనసూయ




టాలీవుడ్ అనసూయ యాంకర్‌గా కెరీర్ మొదలెట్టి ఏకంగా స్టార్ నటిగా ఎదిగింది. పుష్ప, రంగస్థలం లాంటి సినిమాలతో ఎక్కడా లేని క్రేజ్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం పుష్ప-2లోనూ నటిస్తోన్న అనసూయ.. తాజాగా మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం సింబా. ఈ మూవీ ఇవాళ థియేటర్లలో సందడి చేస్తోంది. ఈ సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన స్టిల్స్‌ను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. మురళీ మనోహర్ దర్శకత్వం వహించిన సింబాలో అనసూయ ప్రధాన పాత్రలో నటించింది. ఈ మూవీలో తన పాత్రకు సంబంధించిన ఫోటోలను తాజాగా ఇన్‌స్టాలో షేర్ చేసింది. మొహమంతా రక్తంతో తడిసి ఉన్న ఫోటోలు చూసి ఆడియన్స్ షాక్‌కు గురి అవుతున్నారు. అయితే ఈ పిక్స్ కేవలం సింబా చిత్రంలో స్టిల్స్ మాత్రమేనని.. సింబా ది ఫారెస్ట్ మ్యాన్ అంటూ క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కాగా.. పర్యావరణాన్ని మనం ఎలా కలుషితం చేస్తున్నామో... దానివల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామో అనే కథాంశంతో ఈ మూవీని తెరకెక్కించారు. ఇవాళ థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు ఆడియన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా చూశాక కనీసం ఒక్కరిలో మార్పు వచ్చినా సంతోషమే అని గతంలో అనసూయ అన్నారు. ఇందులో జగపతిబాబు కీలక పాత్రలో కనిపించారు.

# నేను ఒంటరినని చెప్పలేదే

## కీర్తిసురేశ్

కెరీర్ ఆరంభంలో తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని నటి కీర్తి సురేశ్ తెలిపారు. తాను నటించిన చాలా సినిమాలు బాక్సాఫీస్ వద్ద పరాజయం పొందాయని.. దాంతో చాలామంది తనని విపరీతంగా విమర్శించారని ఆమె చెప్పారు. వారి మాటల వల్ల కొన్ని సందర్భాల్లో తాను ఎంతో బాధపడ్డానని తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో చెప్పారు. అంతేకాకుండా తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి మాట్లాడుతూ తాను సింగిల్ కాదని తెలిపారు.వర్క్ లైఫ్ విషయంలో చాలా సంతోషంగా ఉన్నా. మనసుకు నచ్చిన చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నా. కెరీర్ ఆరంభంలో నేను యాక్ట్ చేసిన చాలా చిత్రాలు ఎ÷-లాప్ అయ్యాయి. దాంతో నేను ఎన్నో ట్రోల్స్ ఎదుర్కొన్నా. నాకు తెలిసి అత్యధిక ట్రోల్స్ ఎదుర్కొన్న దక్షిణాది నటిని నేనే. 'మహానటి' తర్వాత నాపై ట్రోల్స్ తగ్గాయి. విమర్శలను నేనూ స్వాగతిస్తా. వివరణాత్మక విమర్శల నుంచి కొత్త విషయాలు నేర్చుకుంటా. కానీ, కొంతమంది కావాలని నెగెటివ్ కామెంట్స్ చేస్తుంటారు. వాటిని పెద్దగా పట్టించుకోను. ఎక్కడా రియాక్ట్ కాను. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందని భావిస్తున్నా అని కీర్తి సురేశ్ తెలిపారు. పెళ్లి గురించి మాట్లాడుతూ.. ఇద్దరు వ్యక్తులు ఒకరికొకరు గౌరవం ఇచ్చుకుంటూ జీవితాన్ని కొనసాగించడమే పెళ్లి అని నా భావన అని అన్నారు. దీంతో విలేకరి సింగిల్‌గా ఉంటున్నారు. బోర్‌గా అనిపించడం లేదా? అని ప్రశ్నించగా.. సింగిల్ అని నేను చెప్పలేదుగా అని నవ్వుతూ బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. కీర్తిసురేశ్ రిలేషన్‌లో ఉన్నారని పలువురు నెటిజన్లు భావిస్తున్నారు. అదే విషయాన్ని ఆమె పరోక్షంగా చెప్పిందనుకుంటున్నారు. కీర్తిసురేశ్ నటించిన తాజా చిత్రం 'రఘు తాత'. సుమన్‌కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. మరోవైపు, ఆమె 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. వరుణ్ ధావన్ హీరోగా ఈ సినిమా సిద్ధమవుతోంది.




# వినూత్న కథాంశంతో సింబా

ఓ వైపు దర్శకునిగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూనే మరోవైపు కథా రచయితగా వినూత్నమైన కాన్సెప్ట్‌తో పలు సినిమాలకు షోరన్నర్ గా వుంటున్నారు దర్శకుడు సంపత్ నంది. గాలిపటం, పేపర్ బాయ్, ఓదెల రైల్వేస్టేషన్ ఆయన కథలతో వచ్చిన సినిమాలే. ఇప్పుడు ఆయన కథతో మరో సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అదే 'సింబా'. రంగస్థలంలో పవర్ ఫుల్ రోల్స్ లో ఆదరగొట్టిన జగపతి బాబు., అనసూయ లాంటి స్టార్స్ ఇందులో ప్రధాన పాత్రలు పోషించడంతో సినిమా అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రకృతి నేపథ్యంలో ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్, సైంటిఫిక్ ఎలిమెంట్స్ జోడించి మురళీ మనోహర్ రెడ్డి తీసిన 'సింబా' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో ఓ దారణ హత్య జరుగుతుంది. చనిపోయిన వ్యక్తి పార్థ(కబీర్ సింగ్) గ్రూపుకి సంబధించిన కీలక వ్యక్తి. దీంతో ఈ కేసును సీరియస్ గా తీసుకుంటారు పోలీసులు. విచారణ జరుగుతుండగానే మరో హత్య జరుగుతుంది. ఈ రెండు హత్యల వెనుక స్కూల్ టీచర్ అక్షిక(అనసూయ), ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ ఫాజిల్(శీనాథ్ మాగంటి) ఉన్నారని నిర్ధారించిన పోలీసులు వారిద్దరిని అరెస్ట్ చేస్తారు. ఇంతలో వీరిద్దరిని చంపాలని చూసి వ్యక్తి పోలీసుల సమక్షంలోనే హత్యకు గురౌతాడు. తర్వాత ఏం జరిగింది ? అసలు ఈ వరుస హత్యలకు కారణం ఏమిటి ? ఎవరు చంపుతున్నారు ? పార్థకి, హత్యలు చేస్తున్న వ్యక్తికి లింక్ ఏమిటి ? ఇందులో పురుషోత్తమ్ రెడ్డి(జగపతిబాబు) పాత్ర ఏమిటి ? ఇదంతా మిగతా కథ.

'సింబా'లో బయోలాజికల్ మెమరీ కాన్సెప్ట్ ఆధారంగా ఒక రివెంజ్ డ్రామాగా ఈ కథని తీర్చిదిద్దిన తీరు ఆకట్టుకునేలానే వుంటుంది. ముఖ్యంగా ఒక క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ లో పర్యావరణం, పకృతి పరిరక్షణ గురించి చెప్పిన తీరుని అభినందనీయం. నిజానికి సమాజానికి చాలా అవసరమైన అంశం ఇది. మర్డర్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ తరహాలో సినిమా మొదలౌతుంది. ఫస్ట్ హాఫ్ లో వచ్చే వరుస హత్యలు కథపై ఆసక్తిని పెంచుతాయి. సెకండ్ హాఫ్ లో అసలు పాయింట్ రివిల్ అవుతుంది. ఫారెస్ట్ మ్యాన్ గా జగపతి బాబు క్యారెక్టర్ చుట్టూ వున్న నేపథ్యం ఆసక్తికరంగా తీశారు.చాలా సన్నివేశాలు ప్రేక్షకులు ఊహకు అందిపోతుంతాయి. ఫస్ట్ హాఫ్ లో పోల్చుకుంటే సెకండ్ హాఫ్ లో వచ్చే కథనం ఆసక్తికరంగా వుంటుంది.

జగపతిబాబు తన అనుభవంతో ఈ పాత్రని చాలా యీజ్ తో చేశారు. ఆయన ఇమేజ్, ఆహార్యం పాత్రకు తగ్గట్టుగా వుంది. అనసూయ, శ్రీనాథ్ మాగంటి పెర్ఫార్మెన్స్ డీసెంట్ గా వుంది. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా వశిష్ఠ సింహాకి మంచి మార్కులు పడతాయి. కబీర్ పాత్రని ఇంకా బలంగా తీర్చిదిద్దాల్సింది. గౌతమి, కస్తూరి స్పెషల్ రోల్స్ లో కనిపిస్తారు. ఇక మురళీ మనోహర్ దర్శకుడిగా తన తొలి ప్రయత్నంలోనే సక్సెస్ అయ్యాడని చెప్పాలి.

# నోట్ల కట్టలు కాదు గుట్టలు

## - నిజామాబాద్ మున్సిపల్ అధికారి ఇంట్లో నోట్ల కట్టల గుట్టలు
## - ఏసీబీ దాడుల్లో బయటపడిన ఆస్తులు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ మున్సిపల్ సూపరింటెండెంట్ పెద్ద ఎత్తున నగదుతో ఏసీబీ అధికారులకు దొరికిపోయారు. పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు రావడంతో నిజామాబాద్ మున్సిపల్ సూపరింటెండెంట్ దాసరి నరేందర్ నివాసంలో ఏసీబీ దాడులు నిర్వహించింది.. ఈ దాడుల్లో భారీగా నగదు, ఆదాయానికి మించిన ఆస్తులు బయటపడ్డాయి.

### - అల్మరాల్లో దాచి పెట్టిన నోట్ల కట్టల వెలికితీత

ఇంట్లో రూ. 2.93 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. పలు చోట్ల దాచి పెట్టిన నోట్ల కట్టలను బయటకు తీశారు. వాటిని లెక్కించేందుకు ప్రత్యేకంగా నోట్ల లెక్కింపు యంత్రాల్ని తీసుకు వచ్చారు. అలాగే రూ. 1.10 కోట్లు బ్యాంకు బ్యాలెన్స్ ను నరేందర్, అతని భార్య, అతని తల్లి ఖాతాల్లో ఉన్నట్లుగా ఏసీబీ అధికారులు గుర్తించారు. అదనంగా 51 తులాల బంగారం, 17 స్థిరాస్తుల విలువ రూ. 1.98 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. బయట పడిన మొత్తం ఆస్తుల విలువ ఆరు కోట్లు ఉన్నా.. బహిరంగ మార్కెట్లో యాభైకోట్ల వరకూ ఉండవచ్చని అంచనా. మొత్తం సోదాలు జరిగే సరికి వంద కోట్ల ఆస్తులు బయటపడతాయేమోనని అంచనా వేస్తున్నారు.

### - దాసరి నరేందర్‌పై తీవ్ర అవినీతి ఆరోపణలు

నిజామాబాద్ మున్సిపల్ సూపరింటెండెంట్‌గా ఉన్న దాసరి నరేందర్ రాజకీయ పార్టీల నేతలతో సన్నిహితంగా ఉంటూ ప్రాధాన్య పోస్టుల్లోనే కదలకుంటా ఉంటారని అందినకాడికి దండుకుంటారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజామాబాద్ మున్సిపల్ పరిధిలో మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానిక గండి కొట్టి ఆయన ఆదాయాన్ని పెంచుకున్నారని ఏసీబీకి అనేక ఫిర్యాదులు వచ్చాయి. తెలంగాణలో ఏసీబీ ఇటవలి కాలంలో పూర్తి స్థాయిలో యాక్టివ్ మారింది. ఫిర్యాదు రావడంతో వెంటనే విచారణ ప్రారభించారు. అంతే కాదు అంతకు ముందు కూడా ఆయన ఏసీబీకి చిక్కారు. ఆ కేసుల విషయంలో సోదాల కోసం ఇంటికి వెళ్లారు. ఇంట్లో సోదాలు చేయడంతో ఆస్తుల గుట్టు బయటపడింది.

### - జీతం లక్ష, ఆస్తులు కోట్లు

మున్సిపల్ సూపరింటెండెంట్ గా.. దాసరి నరేందర్ జీతం రూ లక్షలోపే ఉంటుందని కానీ ఆయన ఆస్తులు మాత్రం రెండు తరాలకు సరిపడా సంపాదించుకున్నారని భావిస్తున్నారు.

అంత మొత్తం సొమ్ము సంపాదించాలంటే పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడటం తప్ప మరో మార్గం ద్వారా సాధ్యం కాదని గుర్తించి ఏసీబీ అధికారులు గుట్టు రట్టు చేశారు.

# గురుకుల స్కూల్లో వరుస విషాదాలు

## ఉన్నట్టుండి చనిపోతున్న విద్యార్థులు అసలేం జరుగుతుంది.?






జగిత్యాల(ప్రశ్నా న్యూస్) గురుకుల స్కూల్ అంటే పేద తల్లిదండ్రులు ఎంతో ఆసక్తి చూపుతారు.తమ పిల్లలను ఆ స్కూల్ లో చేర్పిస్తే విద్యాబుద్ధులతో పాటు ఆటపాటలతో ఎంతో సంతోషంగా ఉంటూ మంచిగా ఎదుగుతారు అనే నమ్మకం.కానీ ఆ స్కూల్‌లో ఏం జరుగుతుందో ఏమో, విద్యార్థులు వరుసగా చనిపోతున్నారు.మరి కొంత మంది విద్యార్థులు అనారోగ్యం బారినపడుతున్నారు.10 రోజుల క్రితం ఇద్దరు పిల్లలను పాము కాటేసింది,అందులో ఒకరు చనిపోయారు, ఇంకొకరు చికిత్స తీసుకోని ప్రాణాలతో బయటపడ్డారు. అంతేకాకుండా, పాటు కాటు వేసిన రూములోనే పడుకున్న మరో విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది.

### వరుస విషాదాలు,అసలేం జరుగుతుంది.?

అయితే, ఈ విషాదం నుంచి తెరుకునేలోపే తాజాగా, మరో విద్యార్థి చనిపోయాడు,మరో ముగ్గురు అనారోగ్యం బారినపడ్డారు,వీరంతా ఆరో తరగతి విద్యార్థులే,ఇలా వరుస విషాదాలు చోటుచేసుకుంటున్న ఘటన జగిత్యాల జిల్లా పెద్దాపూర్ ప్రభుత్వ గురుకుల స్కూల్‌లో చోటుచేసుకుంటున్నాయి.6వ తరగతి చదువుతున్న అనిరుద్ అనే విద్యార్థి గత రాత్రి ఉన్నట్టుండి అస్వస్థకు గురైయ్యాడు.గమనించిన ఉపాధ్యాయులు అనిరుద్‌ని మెట్పల్లి ఆస్పత్రికి తరలించారు. అయితే, నేడు చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందాడు. ఇదే తరగతికి చెందిన మరో ముగ్గురు విద్యార్థులు కూడా అనారోగ్యం బారిన పడటం పలు అనుమానాలకు దారి తీస్తుంది.

### ఎందుకు చనిపోతున్నారు.?

ఇలా వరుస విషాదాలు గురుకుల స్కూల్‌లో చోటుచేసుకుంటున్నాయి. ఆ స్కూల్‌లో పిల్లలను ఉంచాలన్న తల్లిదండ్రులు అమ్మో,అంటూ భయపడుతున్న పరిస్థితి ఏర్పడింది. స్కూల్ యాజమాన్యం మాత్రం ఈ విషయంపై సైలెంట్ గా ఉంటోంది. పిల్లల ప్రాణాలకు తాము బాధ్యులం కాదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు విద్యార్థులు ఉన్నట్టుండి ఇలా ఎందుకు చనిపోతున్నారు? అనారోగ్యం బారిన పడడటానికి గల కారణమేంటి.? పాము కాటు నిజమేనా.? లేదంటే ఫుడ్ పాయిజన్ జరిగిందా? ఇవి అక్కడి విద్యార్థులను, తల్లిదండ్రులను వేధిస్తున్న ప్రశ్నలు.

### బాధ్యులెవరు.?

స్కూల్ యాజమాన్యం పిల్లల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందా? పిల్లల మృతికి బాధ్యులెవరు? ఈ గురకుల స్కూల్ లో పిల్లలకు భద్రత లేదా? బాధిత తల్లిదండ్రులకు ఏం సమాధానం చెబుతారు. ఇలా వరుస సంఘటనలు జరుగుతున్న అధికారులు చూస్తు ఉంటారా? జరుగుతున్న సంఘటనలపై ఏం చర్యలు తీసుకోరా?. అక్కడున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పుడేం జరుగుతుందో అని భయం భయంగా బ్రతకాల్సిందేనా? మరి వీటికి సమాధానం చెప్పెదెవరు? కార్పొరేట్ స్కూల్స్ లో విద్యార్థులపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ విద్యార్థులపై అధికారులకు లేదా? ఇలా రకరకాల ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# అన్యాక్రాంతమైన ఆలయ భూములు

## ఆలయ భూములను స్వాహా చేసిన వారిపై చర్యలేవి.?






రాజోలి(ప్రశ్న న్యూస్)మండల కేంద్రమైన రాజోలిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వైకుంఠ నారాయణస్వామి వారి ఆలయమునకు చెందిన సుమారు 270 ఎకరాల భూమి అన్యాక్రాంతమైనా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉందని రాజోలి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. స్వామివారికి నిత్యం ధూప,దీప, నైవేద్యం నిర్వహణ నిమిత్తం అప్పట్లో ఆలయ కమిటీ వారు పూజారులకు ఆలయ భూములను ఇవ్వడం జరిగింది. అట్టి భూములపై వచ్చే కౌలు తోనే వారికి జీతభత్యముండేది.కానీ కంచే చేను మేసినట్లు ఆలయ భూములను స్వామికి నిత్యం పూజలు చేసే పూజారులే మింగినట్లు విశ్వసనీయ సమాచారం. గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక అడివేశ్వర స్వామి దేవాలయం వెనుక ఉన్న శ్రీలక్ష్మీ వైకుంఠ నారాయణస్వామి వారి భూములను గతంలో ఆలయ అధికారులు వచ్చి పర్యవేక్షణ చేసి ,ఆలయ భూములను గుర్తించి హెచ్చరికబోర్డును ఉంచినా కూడా అదే ఆలయ భూముల్లో నేడు గృహాలు నిర్మించినప్పటికీ అడుగే నాథుడే కరువయ్యారు.కొందరు బడా బాబులు ఆలయ భూములను తక్కువ రేటుకు కొని ఎన్ఓసి నిమిత్తం సంబంది ,త ఉన్నతాధికారులకు లంచం రూపంలో కాసులు అందజేసినట్లు బహిరంగ సమాచారం. ఏ అధికారులు అయితే ఆలయ భూములను కాపాడాల్లో వారే లంచాలకు కక్కుర్తి పడుతున్నారని గ్రామంలో గుసగుసలు అనుకుంటున్నారు. వీరికి దేవుడంటే భయము లేదా.? అధికారులు అంటే మర్యాద లేదా.? డబ్బుంటే చాలు కొండమీదున్న కోతిని సైతం రప్పించవచ్చు అనే ధీమా ఉంటే ఎవరు ఏం చేస్తారు.? అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా కలెక్టర్ ఆలయ అధికారులు స్పందించి, రాజోలిలో వెలిసిన శ్రీ లక్ష్మీ వైకుంఠ నారాయణస్వామి వారి అన్యాక్రాంతమైన భూములను గుర్తించి, దోషులపై చర్యలు తీసుకొని, అట్టి రికవరీ అయిన భూములను స్వామి వారికే చెందేలా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రాజెక్టుల పేరుతో భారీగా దోపిడీ

### - కాలేశ్వరంలో ప్రజల సొమ్ము లూటీ
### - సీతారామ ప్రాజెక్టులోనూ 8వేల కోట్లు కాజేశారు
### - ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన పొంగులేటి



**ఖమ్మం (ప్రశ్న న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమారు ఆరోపించారు. కాళేశ్వరం, ఇరిగేషన్‌లో ప్రజల సొమ్ము లూటీ చేశారని ఆరోపణలు చేశారు. శుక్రవారం నాడు ఏన్కూర్ వద్ద సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రీ డిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టుకు రూ. 18వేల కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం పనులు చేపట్టి రూ.8 వేల కోట్ల ప్రజల సొమ్మును కాజేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు అన్ని సాగులోకి తెచ్చి రైతులకు ఉపయోగపడాలని శరవేగంగా పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.సీతారామతో లక్షా 35 వేల ఎకరాలు వైరా, లంకా సాగర్ ప్రాజెక్ట్లు మైనర్ ఇరిగేషన్‌లో అనుసంధానం చేస్తున్నామని అన్నారు. ఈ నెల 15వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారని వెల్లడించారు. రాబోయే కొద్ది రోజుల్లో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు ఉన్నా అధిగమిస్తామని అన్నారు. లక్షా 75 వేల ఎకరాలు సాగులోకి మొదటి విడతలో తీసుకురాబోతున్నామని చెప్పారు. రైతుల రుణమాఫీ చేశామని తెలిపారు. రూ.లక్షా 50 వేల నుంచి 2లక్షల వరకు బ్యాంకులో రుణం ఉన్న అన్నదాతలకు మాఫీ చేస్తామని, రూ.31వేల కోట్లు రైతులకు ఇచ్చే పరిస్థితి లేదని.. అయినా రైతుల ప్రభుత్వం కాబట్టి రుణమాఫీ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ. 2లక్షలకు పైగా రుణాలు దాటిన రైతులు నగదు చెల్లించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని అన్నారు. మొదటి విడతగా 4లక్షల ఇళ్లు అందజేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న ఇళ్లను పూర్తి చేస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డుల కోసం పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. హెల్త్ కార్డు... తెల్లరేషన్ కార్డులు త్వరలోనే ఇస్తామని ప్రకటించారు.ధరణీ అనే భూతంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానికి మోక్షం కల్పిస్తామని తెలిపారు. అద్భుతమైన రెవెన్యూ చట్టం తీసుకుని రాబోతున్నామని స్పష్టం చేశారు. 80 వేలు పుస్తకాలు చదివిన దొరవారు సూచనలు చేస్తే పరిశీలించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఒక్కరి కలను నెరవేరుస్తుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూమి, నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ఆగష్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ

### - వైరా సభ ద్వారా రైతులకు రుణవిముక్తి ప్రకటన
### - రైతులతో ఆనాడు భారీ బహిరంగ సభ
### - ఇందిరమ్మ రాజ్యంతో రైతుల్లో ఆనందం
### - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**ఖమ్మం (ప్రశ్న న్యూస్):** రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆగస్ట్ 15లోపు రుణాలు వైరాలో భారీ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. వైరా నుంచి ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులకు రుణ విముక్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని.... కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం వైరా సభలో రైతులు పండుగ లాగా పాల్గొని మన రైతాంగ సోదరులు మంచి సందేశం ఇచ్చేలా సభ జరుపుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల రైతుల రుణ మాఫీ చేస్తాం అని హామీ ఇచ్చామని.. చేసి చూపిస్తున్నామని తెలిపారు. జూలై 15 న జీవో ఇచ్చామని.. 18 జూలైన ఒక లక్ష రూపాయల రుషమాఫీ 6,983 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రెండవ సారీ రూ.6190.02 కోట్లతో జూలై మాసంలో మళ్ళీ విడుదల చేశామన్నారు. లక్షన్నర వరకు రుణం ఉన్న వాళ్ళందరికి నేరుగా 12289 కోట్లు 16.29 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేశామని తెలిపారు. ఈరాష్ట్ర బ్జడెట్‌లో రుణ మాఫీ ఒక్కటే కాదు... రైతు భీమాకి సంబంధించి ఒక వెయ్యి , 500 కోట్లు రైతుల తరుపున ప్రభుత్వం కడుతుందన్నారు. క్రాప్ట్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నామన్నారు. రైతులు కట్టాల్సిన రూ.1,350 కోట్లు కడుతున్నామని వెల్లడించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72 వేల కోట్లు కేటాయించామన్నారు. పండే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఉద్యానవన పంటలు, డ్రిప్, సింప్లన్‌కు ఆధునీకరణకు నిధులు మంజూరు చేశామన్నారు. రూ.1,450 కోట్లతో పూర్తి చేసే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి సీతారామ పేరు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం రూ.23 వేల కోట్లుకు పెంచి దోపిడీ చేసిందని ఆరోపించారు. ఆనాటి నుంచి కాంగ్రెస్ ఖండిస్తూ వస్తోందన్నారు. రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒక ఎకరాకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రుల సమక్షంలో రివ్యూ చేశామన్నారు. తక్కువ ఖర్చుతో నీళ్ళు పారించే విధానంతో అతి తక్కువ ఖర్చుతో కేవలం రూ.75 కోట్లతో లక్షన్నర ఎకరాలు పండించేలా సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్‌తో పనులు చేశామన్నారు. ఎన్ఎస్పీ లింకు , వైరా కెనాల్‌కు లింకు కలపటమే రేపటి కార్యక్రమమని... ఇదీ మా నిబద్ధతకు తార్కాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588